12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు
విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టి. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక :282 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తిరుపతి ఆదివారం 18 అక్టోబర్ 2026 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE :282 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : TIRUPATI SUN 18 OCTOBER 2026 PRICE : 5/- RS

Simultaneously Published form Tirupati, Chittoor,Srikakulam,Ongole,Visakhapatnam,Kakinada,West Godavari,Bapatla,Narasarao Peta, Ongole, SPSR Nellore, Tirupati, YSR Kadapa,Circulated by : manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur,Kurnool,Anantapur

## మున్సిపల్ పోరు: టీడీపీ రెండో జాబితా విడుదల.. మచిలీపట్నం మేయర్ అభ్యర్థి ఖరారు

- ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎన్నికల కోసం టీడీపీ నుంచి మరో జాబితా
- మొత్తం 22 మంది అభ్యర్థుల పేర్లను అధికారికంగా ప్రకటించిన పార్టీ
- మచిలీపట్నం మేయర్ అభ్యర్థిగా షేక్ అబ్దుల్ అబిదా పేరు ఖరారు
- జాబితాలో 21 మున్సిపాలిటీలు, నగర పంచాయతీల చైర్‌పర్సన్ అభ్యర్థులు
- తొలి జాబితాలో ఇప్పటికే 36 మందిని ప్రకటించిన టీడీపీ

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో టీడీపీ తన అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా 22 మందితో కూడిన రెండో జాబితాను శనివారం అధికారికంగా విడుదల చేసింది. మచిలీపట్నం కార్పొరేషన్ మేయర్ అభ్యర్థితో పాటు 21 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు చైర్‌పర్సన్ అభ్యర్థుల పేర్లను

- మిగతా 2లో



## నవంబర్ రెండో వారంలో అందరం కలుద్దాం...
# గెట్ రెడీ!

- ఏపీలో టీడీపీ, వైసీపీ మధ్య సివిల్ వార్ నడుస్తోందన్న విజయసాయిరెడ్డి
- పుంగనూరు, తాడిపత్రి ఘటనలను ప్రస్తావిస్తూ రెండు కుటుంబాలపై ఫైర్
- 'రెడ్ బుక్ వర్సెస్ రప్ప రప్ప' అంటూ రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలపై ఆందోళన
- రెండు పార్టీలకు గుణపాఠం చెప్పే మూడో ప్రత్యామ్నాయం రావాలన్న విజయసాయి
- నవంబర్ రెండో వారంలో కలుద్దామని, జెన్-జీ సిద్ధంగా ఉండాలని పిలుపు



పెన్ పవర్ డెస్క్: ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో టీడీపీ, వైసీపీల మధ్య పౌర యుద్ధం (సివిల్ వార్) నడుస్తోందని, రెండు కుటుంబాలు పోషిస్తున్న ఫ్యాక్షన్ల మధ్య ఘర్షణలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు. గత రెండు రోజులుగా పుంగనూరు, రాయచోటి, తాడిపత్రి, ఆళ్లగడ్డ వంటి పట్టణాల్లో జరుగుతున్న హింసాత్మక ఘటనలను విజయసాయిరెడ్డి తన పోస్టులో ప్రస్తావించారు. "రెడ్ బుక్ వర్సెస్ రప్ప రప్ప రాజకీయం నడుస్తోంది. చంద్రబాబు, జగన్ కుటుంబాల మధ్య, ఆ రెండు కుల, మైనారిటీ కుటుంబాలు పోషిస్తున్న ఫ్యాక్షన్ల మధ్య ఓ సివిల్ వార్ నడుస్తోంది" అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎంత దారుణంగా ఉన్నాయో

- మిగతా 2లో



# ఏపీలో మధ్యప్రదేశ్ సీఎం...
## చంద్రబాబు, పవన్‌తో వేర్వేరుగా భేటీ

- ఏపీలో పర్యటించిన మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్
- సీఎం చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీ
- మంగళగిరిలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో సమావేశం
- పులుల సంరక్షణ, అడవి దున్నల తరలింపుపై ఇరువురి మధ్య చర్చ
- త్వరలో మధ్యప్రదేశ్‌లో పర్యటిస్తానని తెలిపిన పవన్ కల్యాణ్



పెన్ పవర్ డెస్క్:మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ శనివారం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్ 2.0 కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన ఆయన, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లతో వేర్వేరుగా సమావేశమయ్యారు. ముందుగా ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయానికి వెళ్లిన మోహన్ యాదవ్, ముఖ్యమంత్రి చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. సీఎం నివాసానికి వచ్చిన ఆయనకు రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ స్వాగతం పలికారు.

- మిగతా 2లో




## పులివెందులలో కాల్పులు.. నామినేషన్ల వేళ తీవ్ర ఉద్రిక్తత

- పులివెందులలో స్థానిక ఎన్నికల నామినేషన్ల వద్ద ఉద్రిక్తత
- వైసీపీ, టీడీపీ కార్యకర్తల మధ్య తోపులాట
- జనాన్ని చెదరగొట్టేందుకు గాల్లోకి పోలీసుల కాల్పులు
- ఆరు రౌండ్లు కాల్పులు జరిపినట్లు సమాచారం
- ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:కడప జిల్లా పులివెందులలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొనడంతో, పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు గాల్లోకి ఆరు రౌండ్లు కాల్పులు జరిపారు. ఈ ఘటనతో పులివెందులలో

- మిగతా 2లో

## ఏపీని 'సౌత్ బీహార్'గా మారుస్తున్నారు: టీడీపీ, వైసీపీలపై షర్మిల ఫైర్

- టీడీపీ, వైసీపీలది ప్రతీకార రాజకీయమన్న షర్మిల
- స్థానిక ఎన్నికల్లో హింసపై తీవ్ర స్థాయిలో విమర్శలు
- ఎన్నికల సంఘం, పోలీసుల తీరుపై ప్రశ్నలు
- స్వేచ్ఛాయుత ఎన్నికలకు చర్యలు తీసుకోవాలని డిమాండ్

- మిగతా 2లో





## ఆంధ్రప్రదేశ్‌లో రాజ్యాంగం కుప్పకూలిపోయింది..
## కత్తులు, కర్రలతో మా వాళ్లను వెంటాడుతున్నారు

- రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్
- నామినేషన్ల ప్రక్రియలో టీడీపీ గూండాయిజం చేస్తోందని ఆరోపణ
- పోలీసుల సమక్షంలోనే ఎంపీలపై దాడులు జరిగాయని వెల్లడి
- చంద్రబాబు పాలనలో జంగిల్‌రాజ్ నడుస్తోందని విమర్శ

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో రాజ్యాంగం పూర్తిగా కుప్పకూలిపోయిందని, ప్రజాస్వామ్యాన్ని పట్టపగలే ఖూనీ చేస్తున్నారని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో అధికార తెలుగుదేశం పార్టీ హింసకు పాల్పడుతోందని ఆరోపిస్తూ, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శనివారం సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు.

- మిగతా 2లో

## దాండియా సంబరాల్లో అపశృతి: విద్యార్థిని దుర్మరణం..
# ఐదుగురి పరిస్థితి విషమం

- ఎంవీఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ దాండియా వేడుకల్లో భారీ ప్రమాదం
- లైటింగ్ స్టాండ్ విద్యార్థులపై కూలడంతో వనపర్తికి చెందిన సోనీ అనే విద్యార్థిని మృతి
- సుమారు 25 మంది విద్యార్థులకు గాయాలు.. ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం
- ఈదురుగాలుల కారణంగానే లైటింగ్ క్రేన్ అదుపుతప్పి కూలినట్లు ప్రాథమిక అంచనా
- ప్రమాదంపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశం

పెన్ పవర్ డెస్క్: హైదరాబాద్‌లోని నాదర్‌గుల్ ప్రాంతంలో ఉన్న ఎంవీఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో శనివారం రాత్రి ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. కాలేజీలో నిర్వహిస్తున్న 'సంగమం-2026' టెక్నికల్ మరియు కల్చరల్ ఫెస్ట్‌లో భాగంగా ఏర్పాటు చేసిన దాండియా వేడుకల్లో విషాదం నిండింది.

- మిగతా 2లో



## నేటి నుంచి వర్ష సూచన.. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ



- ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలుల హెచ్చరిక
- ఉత్తర తమిళనాడు తీరంపై కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం
- హైదరాబాద్ సహా అనేక జిల్లాలకు ఎల్లో వార్నింగ్ జారీ

పెన్ పవర్ డెస్క్:తెలంగాణలో రానున్న రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. రేపు, ఎల్లుండి రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని, కొన్నిచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు కురిసే అవకాశముందని తెలిపింది. ఈ మేరకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం పలు జిల్లాలకు ఎల్లో వార్నింగ్ జారీ చేసింది.ఉత్తర తమిళనాడు, దానిని ఆనుకుని ఉన్న దక్షిణ కోస్తాంధ్ర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 4.5 నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది.

- మిగతా 2లో

## సీజేపీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కేకు
# షరతులతో బెయిల్

- నిరసన యాత్రకు ముందు దీప్కేను అదుపులోకి తీసుకున్న ఢిల్లీ పోలీసులు
- బెయిల్ ఇచ్చిన మందిర్ మార్గ్ స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ కోర్టు
- రూ. 50,000 వ్యక్తిగత పూచీకత్తు సమర్పించాలని కోర్టు ఆదేశం
- ఏడాది పాటు శాంతిభద్రతలకు విఘాతం కలిగించరాదని షరతు
- కన్నాట్ ప్లేస్‌లో నిరసన యాత్రకు అనుమతి నిరాకరించిన పోలీసులు



పెన్ పవర్ డెస్క్:కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కేకు న్యూఢిల్లీలోని మందిర్ మార్గ్ స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ కోర్టు శనివారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రూ. 50,000 వ్యక్తిగత పూచీకత్తు సమర్పించాలని ఆదేశించిన న్యాయస్థానం, ఆయన విడుదలకు మార్గం సుగమం చేసింది. బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 126, 170 ప్రకారం, ఏడాది పాటు శాంతిభద్రతలకు

- మిగతా 2లో




# రెయిన్ డేస్...

ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో రాబోయే రోజుల్లో వానలు పడతాయని వాతావరణ శాఖ వెల్లడించింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో నేడు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. నైరుతి రుతుపవనాల ప్రభావంతో వానలు పడతాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే తేలికపాటి వానలు పడతాయని, మోస్తరు వానలు తప్పించి భారీ వర్షాలు పడవని వాతావరణ శాఖ వెల్లడించింది. కొన్ని చోట్ల బలమైన ఈదురుగాలులు వీస్తాయని, గంటలకు నలభై నుంచి యాభై కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. కొన్ని చోట్ల పిడుగులు పడే అవకాశముందని కూడా వాతావరణ శాఖ వెల్లడించింది. ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడతాయని వాతావరణ శాఖ పేర్కొంది. రానున్న నాలుగు రోజుల పాటు వానలు పడతాయని తెలిపింది.

**అక్కడకక్కడ తెలంగాణలో వానలు...**

తెలంగాణలో నేడు అక్కడకక్కడ వానలు పడతాయని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. రాష్ట్రంలో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉంది. కొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులు వీస్తాయని, పిడుగులు పడతాయని చెప్పింది. కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన ఉరుములు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రధానంగా పెద్దపల్లి, భూపాలపల్లి, సిద్దిపేట, వరంగల్, రంగారెడ్డి, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో వర్షాలు పడే సూచనలు ఉన్నాయని తెలిపింది. హైదరాబాద్ లోపగటి ఉష్ణోగ్రతలు కొంత ఎక్కువగా నమోదయినా, రాత్రి వేళ వాతావరణం చల్లబడే అవకాశముందని తెలిపింది. పగటిపూట ఉష్ణోగ్రతలు సుమారు 31 డిగ్రీల నుంచి 33 డిగ్రీల వరకు ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేశారు.

**ఏపీలో ఉరుములు, మెరుపులతో ...**

ఆంధ్రప్రదేశ్ లో వాతావరణం పై అమరావతి వాతావరణ శాఖ కీలక అప్ డేట్ ఇచ్చింది. ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో కోస్తాంధ్ర, రాయలసీమల్లోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.విజయనగరం, అల్లూరి సీతారామరాజు, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు లేదా పిడుగులు పడే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. అమరావతి, విజయవాడ, తిరుపతి వంటి ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 30డిగ్రీల నుంచి 31 డిగ్రీల మధ్య నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ప్రధానంగా రైతులు, పశువుల కాపర్లు పొలాల్లోకి వెళ్లినప్పుడు చెట్ల కింద, విద్యుత్తు స్థంభాల కింద నిలబడవద్దని కూడా వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# ఏపీని 'సౌత్ బీహార్'గా మారుస్తున్నారు: టీడీపీ, వైసీపీలపై షర్మిల ఫైర్

టీడీపీ, వైసీపీలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ రెండు పార్టీలు దాష్టీక రాజకీయాలు చేస్తూ, ప్రతీకారాలతో రతనాల సీమను రక్తసీమగా మారుస్తున్నాయని ఆరోపించారు. అన్నపూర్ణ లాంటి ఆంధ్రప్రదేశ్‌ను మరో 'సౌత్ బీహార్'గా మార్చే పరిస్థితులు సృష్టిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల వేళ రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న హింసాత్మక ఘటనలపై సోషల్ మీడియా వేదికగా ఆమె స్పందించారు.స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా రాయచోటి, పుంగనూరులో జరిగిన ఘర్షణలు రాష్ట్ర ఎన్నికల చరిత్రలో ఆందోళనకరమైన పరిణామాలని షర్మిల అన్నారు. ప్రశాంతంగా జరగాల్సిన ఎన్నికలను ఘర్షణలు, దాడులతో రణరంగంగా మారుస్తున్నారని విమర్శించారు. "కూటమిది నిజంగా పవిత్ర పాలనే అయితే దాడులు ఎందుకు? బలవంతపు ఏకగ్రీవాలు ఎందుకు? నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడమెందుకు?" అని ఆమె ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. నాడు వైసీపీ హయాంలో హింసాకాండ జరిగితే, నేడు టీడీపీ హయాంలో అంతకుమించిన ఘోరాలు జరుగుతున్నాయని ఆమె పోల్చారు.నామినేషన్ కేంద్రాల వద్ద గూండాలు స్వైరవిహారం చేస్తుంటే ఎన్నికల సంఘం ఏం చేస్తోందని, శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీసులు ఎందుకు విఫలమవుతున్నారని షర్మిల నిలదీశారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని టీడీపీ సాగిస్తున్న ఈ దౌర్జన్య వైఖరిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో కక్ష సాధింపు రాజకీయాలకు,

రక్తపాతానికి తావులేదని, అభివృద్ధి కోసం పోటీ పడాలి కానీ భౌతిక దాడులకు పాల్పడటం సరికాదని హితవు పలికారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘానికి

ఆమె పలు డిమాండ్లు చేశారు. స్థానిక ఎన్నికలను స్వేచ్ఛగా, ప్రశాంతంగా నిర్వహించాలని, ప్రతి నామినేషన్ కేంద్రం వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరూ నామినేషన్ వేసేలా చూడాలని, బలవంతపు ఏకగ్రీవాలను అడ్డుకోవాలని సూచించారు. ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పండుగ కావాలి కానీ, పగలు ప్రతీకారాలకు వేదిక కాకూడదని ఆమె పేర్కొన్నారు.

# మున్సిపల్ పోరు: టీడీపీ రెండో జాబితా విడుదల.. మచిలీపట్నం మేయర్ అభ్యర్థి ఖరారు

- మొదటి పేజి తరువాయి

ఈ జాబితాలో ఖరారు చేసింది. పార్టీ జాతీయ కార్యాలయం నుంచి ఈ ప్రకటన వెలువడింది.ఇటీవలే 36 మందితో తొలి జాబితాను ప్రకటించిన టీడీపీ, తాజాగా రెండో జాబితాను విడుదల చేయడంతో ఎన్నికల బరిలో దూకుడు పెంచినట్లయింది. ఈ జాబితాలో కీలకమైన మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అభ్యర్థిగా షేక్ అబ్దుల్ అబిదాను ఎంపిక చేసింది. క్షేత్రస్థాయిలో పార్టీ అభిప్రాయాలు, సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని అభ్యర్థులను ఖరారు చేసినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. అభ్యర్థులను ముందుగానే ప్రకటించడం ద్వారా వారికి ప్రచారానికి తగినంత సమయం ఇవ్వడంతో పాటు, క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను సమాయత్తం చేసేందుకు టీడీపీ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఈ రెండు జాబితాలతో కలిపి టీడీపీ ఇప్పటివరకు మొత్తం 58 స్థానాలకు తమ అభ్యర్థులను ప్రకటించినట్లయింది.

**ఖరారైన అభ్యర్థుల పూర్తి జాబితా:**

మున్సిపల్ కార్పొరేషన్ (1):
మచిలీపట్నం: షేక్ అబ్దుల్ అబిదా
మున్సిపాలిటీలు మరియు నగర పంచాయతీలు (21):
ఆకివీడు: నిలోఫర్ షేక్
బేతంచెర్ల: ఐ. లోకేశ్ గౌడ్
చీరాల: యెరిచర్ల హనీ స్పందన
బుచ్చిరెడ్డిపాలెం: దొడ్ల విజయలక్ష్మి
డోన్: కోట్ల సుజాతమ్మ
గుత్తి: గోవిందరాజులు తమిళ్ సెల్వి
గుంతకల్లు: యశోద
జంగారెడ్డిగూడెం: రొంగల అనుష
కదిరి: షేక్ సమీరా
కళ్యాణదుర్గం: బుట్నా లక్ష్మి
కొండపల్లి: కన్నెకంటి అమూల్య
కొవ్వూరు: జొన్నలగడ్డ రాధారాణి
నాయుడుపేట: షకీరా
నందిగామ: శాకమూరి వంశీధర్
నందికొట్కూరు: ఈ.ఎం. సబురున్నిసా
నర్సీపట్నం: చింతకాయల పద్మావతి
ప్రొద్దుటూరు: నంద్యాల రాఘవరెడ్డి
వెంకటగిరి: దొంతు శారద
ఉయ్యూరు: చేదుర్తిపాటి ప్రవీణ్ కుమార్
ఏలేశ్వరం: యార్లగడ్డ అక్షిత
ఎమ్మిగనూరు: మాచాని సునీత

ఈ జాబితాలో మహిళలకు, యువతకు ప్రాధాన్యత ఇచ్చినట్లు కనిపిస్తోంది. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన మున్సిపాలిటీలకు అభ్యర్థులను ప్రకటించడం ద్వారా అన్ని ప్రాంతాల్లో ఎన్నికలకు సిద్ధమవుతున్నామనే సంకేతాలను పార్టీ పంపింది. మిగిలిన స్థానాలకు కూడా త్వరలోనే అభ్యర్థులను ఖరారు చేసి, పూర్తిస్థాయిలో ఎన్నికల ప్రచారంలోకి దిగాలని టీడీపీ అధిష్ఠానం భావిస్తోంది.

### దాండియా సంబరాల్లో అపశృతి: విద్యార్థిని దుర్మరణం..

# ఐదుగురి పరిస్థితి విషమం

- మొదటి పేజి తరువాయి

వేడుకల కోసం ఏర్పాటు చేసిన భారీ ఇనుప విద్యుత్ దీపాల స్టాండ్ ఒక్కసారిగా విద్యార్థులపై కుప్పకూలింది.ఈ ప్రమాదంలో వనపర్తి జిల్లాకు చెందిన బీటెక్ విద్యార్థిని సోనీ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఆమెతో పాటు మరో 25 మంది విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో మృతురాలి సోదరితో సహా ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే అప్రమత్తమైన సిబ్బంది బాధితులను ఎల్‌బీ నగర్‌లోని కామినేని ఆసుపత్రికి, అలాగే అదభట్లలోని ఇతర ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.భారీ ఈదురుగాలుల కారణంగానే లైటింగ్ క్రేన్ అదుపుతప్పి కూలిపోయినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. స్టాండ్ కూలిన సమయంలో మంటలు

కూడా చెలరేగడంతో విద్యార్థులు ప్రాణభయంతో పరుగులు తీశారు. ఈ ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతి చెందిన విద్యార్థిని కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి, నిర్లక్ష్యానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు.

# ఆంధ్రప్రదేశ్‌లో రాజ్యాంగం కుప్పకూలిపోయింది.. కత్తులు, కర్రలతో మా వాళ్లను వెంటాడుతున్నారు

- మొదటి పేజి తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబు తన పార్టీ కార్యకర్తలకు గూండా లైసెన్స్‌లు ఇచ్చి, వారికి అండగా పోలీసు యంత్రాంగాన్ని వాడుకుంటున్నారని జగన్ ఆరోపించారు. "రాజకీయ హింసావాదిగా తన చరిత్రను మరోసారి చాటుకుంటూ రాష్ట్రంలో జంగిల్‌రాజ్‌ను నడిపిస్తున్నారు. ప్రతిపక్ష అభ్యర్థులు కనీసం నామినేషన్లు కూడా వేయలేని దుస్థితి సృష్టించారు" అని జగన్ తన పోస్టులో పేర్కొన్నారు. వైసీపీ అభ్యర్థులను పోలీసుల సమక్షంలోనే కత్తులు, కర్రలతో వెంటాడుతున్నారని, నామినేషన్ పత్రాలను లాక్కుని చించివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్ధరాత్రి వేళ అభ్యర్థులను పోలీసులు అక్రమంగా ఎత్తుకెళుతున్నారని, ఇదే చంద్రబాబు మార్కు ప్రజాస్వామ్యమా అని ప్రశ్నించారు.ఈ దాడుల్లో తమ పార్టీకి చెందిన ముగ్గురు ఎంపీలు కూడా బాధితులయ్యారని జగన్ తెలిపారు. అభ్యర్థులకు ప్రపోజర్లుగా వెళ్లిన ఎంపీలపై పోలీసుల సమక్షంలోనే దాడులు జరిగాయని, వారి చేతుల్లోంచి నామినేషన్ పత్రాలు లాక్కుని చించేశారని వివరించారు. "ఎంపీలకే రక్షణ లేని రాష్ట్రంలో సామాన్యుల పరిస్థితి ఏమిటి?" అని నిలదీశారు. కడప, పులివెందుల, కమలాపురం, జమ్మలమడుగు, రాయచోటి, పుంగనూరు, తిరుపతి, దర్శి, గురజాల సహా రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని, ఇవి చంద్రబాబు పాలనలో ప్రజాస్వామ్యం ఎంతగా దిగజారిపోయిందో చూపుతున్నాయని అన్నారు.పులివెందులలో పోలీసులు జరిపిన కాల్పులు ప్రజాస్వామ్యంపై పేల్చిన తూటాలని, దీని వెనుక చంద్రబాబు కుట్ర ఉందని జగన్ ఆరోపించారు. నామినేషన్ వేయడానికి వచ్చిన వారిపై పోలీసులు ఎందుకు దాడి చేశారని, ఎందుకు కాల్పులు జరిపారని ప్రశ్నించారు. "నామినేషన్లు వేయనివ్వకుండా అడ్డుకోవడం ఎన్నికలా? ప్రతిపక్ష అభ్యర్థులను పోలీసులతో ఎత్తుకెళ్లడం ప్రజాస్వామ్యమా? ఎంపీలపైనే దాడులు చేయించడం రాజ్యాంగ పాలనా?" అని చంద్రబాబును ఉద్దేశించి జగన్ ప్రశ్నల వర్షం కురిపించారు.
రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేసి ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న ఈ పరిస్థితుల్లో కేంద్రం తక్షణమే జోక్యం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. "సూపర్ 6, సూపర్ 7ల మోసాలతో ప్రజలకు బాండ్లు ఇచ్చి మరీ మోసం చేసిన ఈ వెన్నుపోటు పార్టీ నుంచి ఇంతకన్నా ఏమి ఆశించగలం!" అని జగన్ తన పోస్టును ముగించారు.

# సీజేపీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కేకు షరతులతో బెయిల్

- మొదటి పేజి తరువాయి

విఘాతం కలిగించకూడదన్న షరతుకు ఆయన కట్టుబడి ఉండాల్సి ఉంటుంది.
ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్‌లో సీజేపీ తలపెట్టిన 'లెహ్రా దో తిరంగా' నిరసన యాత్రకు ముందు, శుక్రవారం ఢిల్లీ పోలీసులు ఆయనను ముందుజాగ్రత్త చర్యగా అదుపులోకి తీసుకున్నారు. బీఎన్‌ఎస్‌ఎస్ సెక్షన్ 126, 170 కింద ఆయనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.ఈ నిరసన యాత్రకు ముందు సుమారు 20 మందికి పైగా పోలీసులు దీప్కే నివాసానికి వెళ్లి ఆయనకు రెండు నోటీసులు అందజేశారు. కన్నాట్ ప్లేస్ పరిసరాల్లో ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహించడం వల్ల తొక్కిసలాట జరిగే అవకాశం ఉందని, ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడే ప్రమాదం ఉన్నందున అక్కడ నిరసనలు చేపట్టరాదని ఒక నోటీసులో పేర్కొన్నారు. గతంలో సమర్పించిన బాండ్ షరతులను ఉల్లంఘిస్తున్నారని స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ జారీ చేసిన రెండో నోటీసులో పోలీసులు హెచ్చరించారు.
అక్టోబర్ 10న కూడా దీప్కే, ఆయన సహచరులు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాలను పోలీసులు ముందుజాగ్రత్తగా అదుపులోకి తీసుకున్నారు. ఏడాది పాటు శాంతియుతంగా

ఉంటామని హామీ ఇస్తూ, ఒక్కొక్కరు రూ. 50,000 పూచీకత్తు సమర్పించి వారు విడుదలయ్యారు. సీజేపీ శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు కన్నాట్ ప్లేస్‌లోని సెంట్రల్ పార్క్‌లో 'లెహ్రా దో తిరంగా' యాత్రను నిర్వహించాలని నిర్ణయించింది. అయితే, బీఎన్‌ఎస్‌ఎస్‌లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలు అమల్లో ఉన్నందున, ఢిల్లీ పోలీసులు ఈ యాత్రకు అనుమతి నిరాకరించారు.

# ఏపీలో మధ్యప్రదేశ్ సీఎం...

- మొదటి పేజి తరువాయి

అనంతరం నేతలు కాసేపు ముచ్చటించారు. మంగళగిరిలోని ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో పవన్ కళ్యాణ్‌తో మోహన్ యాదవ్ సమావేశమ య్యారు. ఈ భేటీలో ఏపీ, మధ్యప్రదేశ్ రాష్ట్రాల కు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, నాగార్జునసాగర్-శ్రీశైలం టైగర్ రిజర్వ్ పరిధిలో పులుల సంరక్షణ చర్యలను బలోపేతం చేయడంపై మాట్లాడారు. అలాగే, జీవవైవిధ్య పరిరక్షణలో భాగంగా మధ్యప్రదేశ్ నుంచి గౌర్ (అడవి దున్నలు)ను చీూ=కు తరలించే ఒప్పందాన్ని వేగవంతం చేయాలని పవన్ కల్యాణ్ కోరారు. ఈ సందర్భంగా త్వరలోనే తాను మధ్యప్రదేశ్‌లో పర్యటిస్తానని పవన్ తెలిపారు.సమావేశం అనంతరం పవన్ కల్యాణ్.. మోహన్ యాదవ్‌ను ఉప్పాడ పట్టు శాలువాతో సత్కరించి, కొండపల్లి, శ్రీకాళహస్తి కళాకృతులతో పాటు అరకు కాఫీని బహూకరించారు. ప్రతిగా మోహన్ యాదవ్, శ్రీ ఓంకారేశ్వర స్వామి ప్రతిమను, జ్యోతిర్లింగ క్షేత్ర ప్రసాదాన్ని పవన్‌కు అందజేశారు.

# పులివెందులలో కాల్పులు.. నామినేషన్ల వేళ తీవ్ర ఉద్రిక్తత

- మొదటి పేజి తరువాయి

ఒక్కసారిగా కలకలం రేగింది. వివరాల్లోకి వెళితే.. స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల కోసం పెద్ద సంఖ్యలో వైసీపీ కార్యకర్తలు నామినేషన్ కేంద్రానికి చేరుకున్నారు. అయితే, అప్పటికే అక్కడ ఉన్న టీడీపీ నేతలను ముందుగా లోపలికి అనుమతిస్తామని పోలీసులు చెప్పడంతో వివాదం మొదలైంది. పోలీసుల నిర్ణయంతో ఆగ్రహించిన వైసీపీ కార్యకర్తలు ఒక్కసారిగా ముందుకు దూసుకెళ్లే ప్రయత్నం చేశారు. దీంతో అక్కడ తోపులాట జరిగింది.పరిస్థితి చేయిదాటిపోతుండటంతో గుంపును చెదరగొట్టి, శాంతిభద్రతలను పునరుద్ధరించేందుకు పోలీసులు గాల్లోకి కాల్పులు జరపాల్సి వచ్చింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య నెలకొన్న తీవ్రమైన రాజకీయ పోటీయే ఈ ఉద్రిక్తతలకు కారణమని తెలుస్తోంది. ఘటన అనంతరం పులివెందులలో భారీగా పోలీసులను మోహరించి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టారు.

# నేటి నుంచి వర్ష సూచన.. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

- మొదటి పేజి తరువాయి

దీని ప్రభావంతో తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. వర్షంతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు కూడా వీచే అవకాశం ఉందని హెచ్చరించారు.రేపు (అక్టోబర్ 18) హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, మహబూబ్‌నగర్, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం సహా పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. వర్షాల నేపథ్యంలో, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.

# నవంబర్ రెండో వారంలో అందరం కలుద్దాం... గెట్ రెడీ!

- మొదటి పేజి తరువాయి

ఈ ఘటనలే నిదర్శనమని అన్నారు. కర్రలు, కత్తులు, గూండాలు, బౌన్సర్లు, నామినేషన్లు చించివేయడం, జీపులతో ఢీకొట్టడం, నెత్తురోడేలా దాడులు చేసుకోవడం వంటి దృశ్యాలు దేశవ్యాప్తంగా రాష్ట్ర పరువును తీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.
ఇదే అరాచకం కొనసాగితే, 2029 నాటి సాధారణ ఎన్నికల్లో ఈ పార్టీలు నేరుగా బందిపోట్లకు, హత్యలు, మానభంగాలు, దొంగతనాల చరిత్ర ఉన్నవారికే టికెట్లు ఇచ్చే పరిస్థితి వస్తుందని ఆయన జోస్యం చెప్పారు. ఈ రెండు పార్టీలకు గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని, ఒక మూడో ప్రత్యామ్నాయంతో సరికొత్త రాజకీయానికి యువత (జెన్-జీ) నడుం బిగించాలని పిలుపునిచ్చారు. "ఈ అరాచకం ఇకమీదటా కొనసాగాలా? లేక, ఈ రెండు పార్టీలకు గుణపాఠం నేర్పాలా? అన్నది నిర్ణయించుకోవాలి. నవంబర్ రెండో వారంలో అందరం కలుద్దాం... గెట్ రెడీ!" అంటూ తన పోస్టును ముగించారు.

# దేశ రాజకీయాల్లోనే జగన్ రెడ్డి అత్యంత రేర్ పీస్

- సీబీఐ, ఈడీకి సమయం చాలనంతగా అనేక కేసుల్లో నిందితుడిగా జగన్ రెడ్డి
- కల్తీ నెయ్యితో తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని అపవిత్రం చేసిన పాపం వారిది
- ఈడీ విచారణతో కల్తీ నెయ్యి గుట్టు అంతా బయటపడుతోంది
- సీబీఐ కోర్టు రోజువారీ విచారణతో ఇక నిత్యం కోర్టులోనే జగన్మోహన్ రెడ్డి
- చిత్తశుద్ధి ఉంటే కేసుల విచారణ పూర్తయ్యేంత వరకూ రాజకీయాలకు దూరంగా ఉండాలి
- సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

**నెల్లూరు అక్టోబర్ 17 పెన్ పవర్ నెల్లూరు బ్యూరో**

అవినీతి, అక్రమాలు, కేసులతో దేశ రాజకీయాల్లోనే జగన్ రెడ్డి ఒక రేర్ పీస్ గా మిగిలారు

ఒకటి కాదు..రెండు కాదు...సీబీఐ, ఈడీకి సమయం చాలనంత కేసులన్నీ దేశంలో ఒక్క జగన్మోహన్ రెడ్డిపై ఉన్నాయి

2011కి ముందు తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని రూ.43 వేల కోట్ల అక్రమాస్తులు సంపాదించిన కేసులో సీబీఐ కోర్టు రోజువారీ విచారణ జరిపే పరిస్థితి వచ్చిందని శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ

వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో ప్రపంచంలో అత్యంత పవిత్రమైన శ్రీవారి లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి వాడి ప్రసాదాన్ని అపవిత్రం చేశారు

కల్తీ నెయ్యి కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులు, సంస్థలకు చెందిన రూ.130 కోట్ల ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది

బోలేబాబా ఆర్గానిక్ డెయిరీ, వైష్ణవీ డెయిరీతో పాటు మిగిలిన వారిపై ఈడీ చర్యలకు ఉపక్రమించింది

చిన్నాయన వైఎస్ వివేకానందరెడ్డిని హత్య కేసులో రూ.40 కోట్ల వ్యవహారంపైనా ఈడీ సీరియస్ గా ఉందివైసీపీ ఎంపీ అవినాష్‌రెడ్డి దగ్గరనుంచి ముఖ్య నేతలందరూఈడీవిచారణకు హాజరవుతున్నారు

రూ.3500 కోట్ల కల్తీ మద్యం కుంభకోణంతో 30 వేల మందికి పైగా అమాయకుల ప్రాణాలను బలితీసుకున్నారు

మద్యం కేసులో వైసీపీ నేతలతో పాటు అనేక మంది ప్రముఖులు జైళ్లలో మగ్గుతున్నారు

జగన్మోహన్ రెడ్డి ప్రమేయమున్న ఈకేసుల విచారణకు సీబీఐ, ఈడీకి సమయం సరిపోని పరిస్థితి జాతీయ స్థాయిలో పనిచేసే ఈడీ, సీబీఐకి జగన్ రెడ్డితో పాటు ఆయన ఇలాకాకు సంబంధించిన కేసుల విచారణకే టైం అంతా సరిపోతోందిరేపు సీబీఐ కోర్టులో రోజువారి ట్రైల్ మొదలైతే వందలాది మందిని సాక్షులను విచారించాలి..జగన్ రెడ్డి రోజూ కోర్టుకు రావాలి..

దేశంలోనే కాదు..ప్రపంచంలోనే ఇలాంటి పరిస్థితి ఏ రాజకీయ నాయకుడికి ఉండదేమో

అవినీతి ఆర్జనతో సాక్షి పేపర్, టీవీని పెట్టుకుని నిత్యం పుంఖానుపుంకాలుగా అసత్యాలను ప్రచారం చేసుకుంటున్నారు రాష్ట్రంలో జరుగుతున్న మంచి ఆ మీడియాకు కనిపించదు..చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ మధ్య విబేధాలు రావాలి..కూటమి పార్టీలు విడిపోవాలి...నిత్యం అదే వారి లక్ష్యం

కూటమి ప్రభుత్వ రెండేళ్ల రెండు నెలల పాలనలో వచ్చిన లక్షల కోట్ల పెట్టుబడులు, వేలాది ఉపాధి అవకాశాలు సాక్షికి కానరావు ఇలాంటి ఘటనలు,



పరిస్థితులను చూసిన తర్వాత రాజకీయాలంటేనే విరక్తి పుట్టే పరిస్థితిఈ కేసులన్నింటిలో విచారణ పూర్తయ్యేంత వరకు రాజకీయాలకు దూరంగా ఉండాలని జగన్ రెడ్డికి హితవు పలుకుతున్నాం...

ఈ విసయంలో ఆయన శ్రేయోభిలాషులు చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉంది

బీజేపీ సీనియర్ నేత ఎల్.కే అద్వానీ ఒక కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న సమయంలో విచారణ పూర్తయ్యేంత వరకు ఎంపీ పదవికి రాజీనామా చేశారు...తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకున్నాకే తిరిగి ఎన్నికల్లో పోటీ చేసి పార్లమెంటులో అడుగుపెట్టారు దేశం కోసం, రాష్ట్రం కోసం త్యాగాలు చేసినోళ్లు,,పోరాటాలు చేసినోళ్లు అనేక మంది తెలుగు ప్రముఖులు జాతీయ స్థాయిలో కీర్తిగడించారు...

ఇప్పుడు జగన్ రెడ్డి లాంటి వ్యక్తులు రాజకీయాల్లోకి వచ్చి చేసిన దుర్మార్గాలతో తెలుగు ప్రజలు తలదించుకునేపరిస్థితిరావడం దురదృష్టకరమన్నారు.

# పెన్ పవర్

## రాయలసీమ

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా । తిరుపతి । చిత్తూరు । వై.ఎస్.ఆర్. కడప

# వింజమూరు మండలం లో విజయం దిశగా ప్రతీ ఒక్కరూ కలసికట్టుగా అడుగువేయాలి...

- స్థానిక పోరుకి అభ్యర్థులు సిద్ధంగా ఉండాలి.
- వింజమూరు జడ్పీటీసీ అభ్యర్థి గా పల్లాల కొండారెడ్డి, ఎంపీపీ అభ్యర్థి గా గణపం బాలకృష్ణా రెడ్డి లని అభ్యర్థులు గా ప్రకటించిన మేకపాటి రాజగోపాల్ రెడ్డి .

**నెల్లూరు అక్టోబర్ 17 పెన్ పవర్ నెల్లూరు బ్యూరో**

కూటమి పార్టీ కుట్రలని పటాపంచలు చేసి వింజమూరు మండలం ప్రతీ గ్రామం లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ని రెప రెపలాడించాలి...

చిన్న చిన్న సమస్యలని పక్కన పెట్టి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయానికి ప్రతీ నాయకుడు నడుంబిగించాలి...

మీకు అన్నివిధాలుగా నేను తోడుగా ఉంటా...

వింజమూరు జడ్పీటీసీ అభ్యర్థి గా పల్లాల కొండారెడ్డి, ఎంపీపీ అభ్యర్థి గా గణపం బాలకృష్ణా రెడ్డి లని అభ్యర్థులు గా ప్రకటించిన మేకపాటి రాజగోపాల్ రెడ్డి ..

ఈ సమావేశం లో పలు గ్రామాలకి చెందిన కూటమి నాయకులు



రాజగోపాల్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు.

మండల కేంద్రమైన వింజమూరు లోని స్థానిక వి ఆర్ ఫంక్షన్ హాలులో జరిగిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల లోకల్ బాడీ ఎన్నికల సన్నాహాక సమావేశం లో ప్రియతమ ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి .

# దేవీ నవరాత్రుల్లో భవానీ దీక్షతో పవిత్ర రెడ్డి ప్రత్యేక పూజలు

- కనకదుర్గమ్మ, చాముండేశ్వరి, కాళికాదేవి అమ్మవార్లకు విశేష పూజలు.. తొమ్మిది రోజుల పాటు భక్తులకు అన్నప్రసాద వితరణ

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 17:**

దేవీ నవరాత్రుల పవిత్ర సందర్భంగా శ్రీ భవానీ దీక్షా మాల ధరించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె కాటంరెడ్డి శ్రీ పవిత్ర రెడ్డి బియ్యపు ఆధ్యాత్మిక భక్తిశ్రద్ధలతో అమ్మవార్లను దర్శించుకునిప్రత్యేకపూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా కనకాచలంపై కొలువైన శ్రీ కనకదుర్గమ్మ తల్లిని, భాస్కర్‌పేటలో వెలసిన శ్రీశ్రీశ్రీ చాముండేశ్వరి అమ్మవారిని, వేదం గ్రామంలోని శ్రీ కాళికాదేవి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవార్ల ఆశీస్సులు పొందుతూ భక్తితో పూజలు



నిర్వహించారు.

**తొమ్మిది రోజుల పాటు భక్తులకు అన్నప్రసాద వితరణ**

దేవీనవరాత్రుల సందర్భంగా కనకాచలంపై వెలసిన శ్రీ కనకదుర్గమ్మ ఆలయం వద్ద ప్రతిరోజూ సాయంత్రం 6 గంటలకు భక్తులకుఅన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. తొమ్మిది రోజుల పాటు కొనసాగనున్న ఈ అన్నప్రసాద కార్యక్రమం ద్వారా అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ప్రసాదాన్ని అందిస్తున్నారు. భక్తులకు సేవ చేయాలనే సంకల్పంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంనవరాత్రిఉత్సవాల్లోప్రత్యేకతనుసంతరించుకుంది. అమ్మవారి దర్శనాలు, ప్రత్యేక పూజలతో పాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమం భక్తుల్లో ఆధ్యాత్మిక భావనను మరింత పెంపొందిస్తోంది. దేవీ నవరాత్రుల వేళ భక్తులకు అన్నప్రసాదం అందించడం సేవాభావానికి, భక్తిప్రపత్తులకు ప్రతీకగా నిలుస్తోంది.

ఈ కార్యక్రమంలో పులి రామచంద్ర, యుగంధర్, సుధాకర్, పంతులు, కామి వెంకటేశ్వర్లు, దేవస్థానం మాజీ బోర్డు సభ్యుడు బుల్లెట్ జయశ్యామ్ రాయల్, మున్నా రాయల్, సుధ, రమేష్, గుణ, హేమసుందర్, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ దాఖలు చేసిన ఆనం



**నెల్లూరు అక్టోబర్ 17 పెన్ పవర్ నెల్లూరు బ్యూరో**

నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ స్థానానికి సంబంధించి రిటర్నింగ్ అధికారి వెంకటేశ్వర్లుకు నామినేషన్ పత్రాలు అందజేస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆనం విజయకుమార్ రెడ్డి.

# రూప్ నామినేషన్ దాఖలు




**నెల్లూరు అక్టోబర్ 17 పెన్ పవర్ నెల్లూరు బ్యూరో**

నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ స్థానానికి సంబంధించి రిటర్నింగ్ అధికారి వెంకటేశ్వర్లుకు నామినేషన్ పత్రాలు అందజేస్తున్న తెలుగుదేశం పార్టీ మేయర్ అభ్యర్థి రూప్ కుమార్ యాదవ్. రూప్ కుమార్ అభ్యర్థిత్వాన్ని బలపరచిన రూరల్ MLA కోటంరెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ అబ్దుల్ అజీజ్.

# విజయవాడలో ఘనంగా ఎఫ్ఆర్‌టీఐ ఐదవ జాతీయ సదస్సు

- సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి
- ఎపీపీ సమాచార కమిషనర్ చావలి సునీల్ కుమార్ పిలుపు
- తిరుపతి జిల్లాకు కీలక బాధ్యతలు.. పలువురు ప్రతినిధులకు సర్టిఫికెట్లు, ఐడీ కార్డులు ప్రదానం

**తిరుపతి, పెన్ పవర్, అక్టోబర్ 17:**

సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, ప్రభుత్వ పాలనలో పారదర్శకతను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఫోరం ఫర్ ఆర్‌టీఐ (ఎఫ్ఆర్‌టీఐ) ఆధ్వర్యంలో ఐదవ జాతీయ సదస్సును విజయవాడలో ఘనంగా నిర్వహించారు. ఆర్‌టీఐ డే సందర్భంగా ఈ నెల 13వ తేదీన నిర్వహించిన ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన జాతీయ, రాష్ట్ర, జిల్లా, పట్టణ, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్ చావలి సునీల్ కుమార్, ఎఫ్ఆర్‌టీఐ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రత్తిపాటి చంద్ర మోహన్ విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. ఎఫ్ఆర్‌టీఐ జాతీయ అధ్యక్షుడు ఎం. ప్రసాద్, జాతీయ కమిటీ నాయకులు, ఉపాధ్యక్షులు యేసుదాస్, విక్టర్ పాల్, భుజంగరావు ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఎఫ్ఆర్‌టీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్దార్ భాషా, సీనియర్ రాష్ట్ర సలహాదారు బత్తుల మురళి తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాస్వామ్యంలో సమాచార హక్కు కీలకం**

సమాచార హక్కు చట్టం ద్వారా సామాన్య పౌరులకు ప్రభుత్వ కార్యకలాపాల గురించి తెలుసుకునే అవకాశం కలుగుతుందని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ చట్టం సమర్థవంతమైన సాధనంగా ఉపయోగపడుతుందని సదస్సులో వక్తలు వివరించారు. ఆర్‌టీఐ చట్టంలోని వివిధ అంశాలు, దరఖాస్తు విధానం, తదుపరి దశలు, చట్టపరమైన పరిధి వంటి అంశాలపై ప్రతినిధులకు అవగాహన కల్పించారు.

అలాగే లోకాయుక్త, మానవ హక్కులు, సమాచార హక్కు చట్టాలకు సంబంధించిన అంశాలపై వివిధ రంగాల నిపుణులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ప్రభుత్వ శాఖల ద్వారా ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు, సేవలపై అవగాహన కల్పించడంలో సంస్థ ప్రతినిధులు చురుకైన పాత్ర పోషించాలని సూచించారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత పెరగాలన్నా, ప్రజా సమస్యలకు పరిష్కారం లభించాలన్నా సమాచార హక్కు చట్టంపై ప్రజలకు సరైన అవగాహన అవసరమని ఈ సందర్భంగా వక్తలు



స్పష్టం చేశారు.

**ప్రజల్లోకి ఆర్‌టీఐ చట్టాన్ని తీసుకెళ్లాలి**

జిల్లాలు, పట్టణాలు, మండలాలు, గ్రామాల వారీగా అవగాహన సమావేశాలు నిర్వహించాలని సదస్సులో ప్రతినిధులకు సూచించారు. సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపులు, ఇతర సమాచార మాధ్యమాల ద్వారా ఆర్‌టీఐ చట్టం ప్రాముఖ్యతను అన్ని వర్గాల ప్రజలకు చేరవేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, పౌరులకు అందాల్సిన సేవలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, చట్టబద్ధమైన మార్గాల్లో సమస్యల పరిష్కారానికి సహకరించాలని సూచించారు. సంస్థ తరఫున స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను విస్తృతం చేసి, ప్రజలకు అవసరమైన మార్గదర్శకత్వాన్ని అందించాలని నాయకులు తెలిపారు.

**తిరుపతి జిల్లా ప్రతినిధులకు ప్రత్యేక గుర్తింపు**

ఈ జాతీయ సదస్సులో తిరుపతి జిల్లాకు చెందిన ప్రతినిధులకు ప్రత్యేక గుర్తింపు లభించింది. ఎఫ్ఆర్‌టీఐ తరఫున ప్రజల్లో సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించేందుకు, వివిధ మీడియా మాధ్యమాల ద్వారా ప్రజలకు చట్టం ఆవశ్యకతను వివరించేందుకు స్వచ్ఛందంగా సేవలందిస్తున్న జాతీయ సంయుక్త కార్యదర్శి కె. అజయ్ ప్రసన్న కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ కరాటే డి.సి.ఎస్. రాయల్‌లకు మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు.

బోధనా తరగతుల కారణంగా కె. అజయ్ ప్రసన్న కుమార్ ఈ సమావేశానికి హాజరుకాలేకపోవడంతో, ఆయనకు సంబంధించిన సర్టిఫికెట్‌ను సదస్సుకు హాజరైన తిరుపతి జిల్లా ప్రతినిధులకు రాష్ట్ర సమాచార కమిషనర్ చావలి సునీల్ కుమార్ అందజేశారు.

అదేవిధంగా రాష్ట్ర కమిటీ సభ్యుడు టి. గుణశేఖర్, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఎం. సుధాకర్, తిరుపతి జిల్లా అధ్యక్షుడు జి. వేణుగోపాల్, జిల్లా ఎంప్లాయిస్ వింగ్ కమిటీ నాయకుడు టి. శ్రీనివాసులుకు మెమెంటోలు, నియామక పత్రాలు అందజేశారు.

**కృష్ణా జిల్లా అధ్యక్షుడికి సర్టిఫికెట్, ఐడీ కార్డు**

కృష్ణా జిల్లా ఎఫ్ఆర్‌టీఐ అధ్యక్షుడిగా రామకృష్ణకు నూతన సర్టిఫికెట్‌తో పాటు రెన్యువల్ ఐడీ కార్డును ఈ సదస్సులో అందించారు. భోజన విరామం అనంతరం ఎఫ్ఆర్‌టీఐ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రత్తిపాటి చంద్ర మోహన్ ఆధ్వర్యంలో, రాష్ట్ర సమాచార కమిషనర్ చావలి సునీల్ కుమార్ చేతుల మీదుగా వివిధ జిల్లాలకు చెందిన ప్రతినిధులకు సంస్థ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు, నూతన గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని పలువురు నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తూ, సమాచార హక్కు చట్టం ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారికి సూచించారు.

సంస్థ బలోపేతానికి కృషి చేస్తాం

ఈ జాతీయ సదస్సులో తిరుపతి జిల్లాకు చెందిన ముగ్గురికి రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిల్లో కీలక బాధ్యతలు అప్పగించినట్లు నిర్వాహకులు తెలిపారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సంస్థ జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి తిరుపతి జిల్లా ప్రతినిధులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరింత బాధ్యతాయుతంగా పనిచేస్తూ, ఆర్‌టీఐ చట్టంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, ప్రజలకు అవసరమైన మార్గదర్శకత్వాన్ని అందించేందుకు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

పారదర్శక పాలనకు ఆర్‌టీఐ ఒక బలమైన సాధనం

ఈ సందర్భంగా రాష్ట్ర సమాచార కమిషనర్ చావలి సునీల్ కుమార్ మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడం, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం, ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకతను పెంపొందించడం వంటి అంశాలపై సంస్థ మరింత దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.

ఎఫ్ఆర్‌టీఐ రిజిస్టర్డ్ సంస్థ కార్యకలాపాలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు అవకాశాలు ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు సమాచారం అందుబాటులో ఉండటం, ప్రభుత్వ కార్యకలాపాలపై అవగాహన కలిగి ఉండటం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల ఫోరం ఫర్ ఆర్‌టీఐ నాయకులు, కార్యకర్తలు, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ముఖ్య సందేశం: సమాచార హక్కుపై అవగాహన ప్రతి పౌరుడి హక్కులను బలోపేతం చేస్తుంది. పారదర్శక పాలనకు, ప్రజా సమస్యల పరిష్కారానికి, బాధ్యతాయుతమైన ప్రభుత్వ వ్యవస్థకు ఆర్‌టీఐ చట్టం ఒక కీలక సాధనం.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

- హెల్ప్‌డెస్క్/కాల్ సెంటర్ ఫోన్ నంబర్: 0861-2331261

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

**నెల్లూరు, అక్టోబర్ 17 పెన్ పవర్ నెల్లూరు బ్యూరో**

స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) అమలులో భాగంగా, నియమావళి ఉల్లంఘనలపై ఫిర్యాదులు స్వీకరించడంతో పాటు, ఎన్నికలకు సంబంధించి సందేహాలను నివృత్తి చేసేందుకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలను గుర్తించినా, ఎన్నికలకు సంబంధించి ఏవైనా సందేహాలు లేదా ప్రశ్నలు ఉన్నా, వాటిపై ఫిర్యాదులు చేసేందుకు లేదా వివరాలు తెలుసుకునేందుకు 0861-2331261 హెల్ప్‌డెస్క్/కాల్ సెంటర్ ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గుండె శస్త్రచికిత్స అనంతరం ఆదర్శ రైతు వెంకటయ్యకు దండి నరేంద్ర పరామర్శ

## జనసైనికుడి ఆరోగ్య పరిస్థితిపై ఆరా.. త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష

**శ్రీకాళహస్తి,పెన్ పవర్,అక్టోబర్ 17:**

శ్రీకాళహస్తి మండలం వాగవేడు హరిజనవాడకు చెందిన ఆదర్శ రైతు, జనసైనికుడు పెనగడం వెంకటయ్యను జనసేన పార్టీ నాయకుడు దండి నరేంద్ర పరామర్శించారు. గుండె సంబంధిత సమస్యతో అస్వస్థతకు గురై శస్త్రచికిత్స చేయించుకున్న వెంకటయ్యను స్వయంగా కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.



వాగవేడు హరిజనవాడకు చెందిన పెనగడం వెంకటయ్య నిజాయితీకి, కష్టపడే తత్వానికి మారుపేరుగా ఉంటూ ఆదర్శ రైతుగా, జనసైనికుడిగా గుర్తింపు పొందారు. ఇటీవల ఆయన గుండె సంబంధిత సమస్యతో అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. అర్ధరాత్రి సమయంలో పరిస్థితిని గుర్తించిన ఆయన చిన్న కుమారుడు, హెడ్ కానిస్టేబుల్ రాజగోపాల్ వెంటనే వెంకటయ్యను తిరుపతిలోని ఎస్వీఐఎంఎస్ (స్విమ్స్ ) ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు నిర్వహించిన గుండె శస్త్రచికిత్స విజయవంతం కావడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.ప్రస్తుతం వెంకటయ్య వల్లివేడు 9వ బెటాలియన్‌లో విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో దండి నరేంద్ర ఆయనను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకటయ్యతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. వైద్యుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని, మందులను క్రమం తప్పకుండా తీసుకుంటూ తగినంత విశ్రాంతి పొందాలని సూచించారు.వెంకటయ్య త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకొని మళ్లీ సాధారణ జీవితం గడపాలని దండి నరేంద్ర మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. కష్టకాలంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు పరస్పరం అండగా నిలవడం జనసేన పార్టీ కుటుంబస్ఫూర్తికి నిదర్శనమని ఈ పరామర్శ కార్యక్రమం చాటిచెప్పింది.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల జనసేన నాయకులు ధన, వెంకటరమణ, వినోద్, బాలరాజ్, చందు, మణి, నవనీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సొంతగూటికి “యర్రం రెడ్డి “

**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ అక్టోబర్ 17.**

గత మూడు రోజుల క్రితం విలేకరుల సమావేశం నిర్వహించి ఎమ్మెల్యే కోటరీ తో ఇమడలేక పార్టీని వీడుతున్నట్లు ప్రకటించిన పెన్నా డెల్టా మాజీ చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు యర్రం రెడ్డి గోవర్ధన్ రెడ్డి శనివారం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నివాసంలో జరిగిన చర్చల్లో పాల్గొన్న ఆయన తన కుటుంబ సభ్యుల సూచనల మేరకు తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ పార్టీలో ఏమైనా చిన్న చిన్నవిభేదాలుంటే పరస్పరం చర్చించుకుని పరిష్కరించుకోవాలే తప్ప మీడియా వరకు వెళ్లకూడదన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి అభ్యర్థుల విజయానికి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ చర్చలలో ఎమ్మెల్యే తో పాటు టిడిపి జిల్లా



అధ్యక్షులు బీదా రవిచంద్ర, జిల్లా పరిశీలకులు డూండీ రాకేష్ మాజీ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి బత్తుల హరికృష్ణ తదితరులున్నారు.

# తిరుపతిశ్రీకాళహస్తి మార్గంలో బస్సుల కొరత ప్రయాణికుల అవస్థలు.. చిన్నారుల కష్టాలు

**- బ్రహ్మోత్సవాల వేళ అదనపు బస్సులు నడపాలని ప్రజల విజ్ఞప్తి**



**శ్రీకాళహస్తి,పెన్ పవర్,అక్టోబర్ 17:**

తిరుపతి నుంచి శ్రీకాళహస్తికి రాకపోకలు సాగించే ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా శ్రీకాళహస్తి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల వంటి ప్రత్యేక పర్వదినాల సమయంలో భక్తులు, ప్రయాణికుల రద్దీ పెరుగుతున్నప్పటికీ, అందుకు అనుగుణంగా బస్సులు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. బస్సులు ఎక్కేందుకు ప్రయాణికులు పోటీపడాల్సిన పరిస్థితి నెలకొంటోంది. చిన్నపిల్లలు సైతం రద్దీలో తొక్కిసలాటకు గురవుతుండగా, సీట్ల కోసం పెద్దలు ఒకరితో ఒకరు వాగ్వాదాలకు దిగుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రయాణం సౌకర్యవంతంగా సాగాల్సిన సమయంలో బస్సుల కొరత కారణంగా ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.

ప్రతిరోజూ తిరుపతిశ్రీకాళహస్తి మధ్య విద్య, ఉద్యోగాలు, వ్యాపారాలు, వైద్యం తదితర అవసరాల కోసం అనేకమంది ప్రయాణిస్తుంటారు. పండుగలు, బ్రహ్మోత్సవాల సమయంలో భక్తుల రద్దీ మరింత పెరుగుతుంది. ఇలాంటి సందర్భాల్లో ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికతో అదనపు బస్సులు నడపాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

ప్రయాణికుల ఇబ్బందులను ఆర్టీసీ అధికారులు, డిపో మేనేజ్మెంట్ తక్షణమే గుర్తించి స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. రద్దీ సమయాల్లో బస్సుల సంఖ్యను పెంచడంతో పాటు, ప్రయాణికులు సురక్షితంగా ఎక్కి దిగేలా తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రజా రవాణా వ్యవస్థలో ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, తిరుపతిశ్రీకాళహస్తి మార్గంలో అవసరమైన మేరకు అదనపు బస్సులను ఏర్పాటు చేసి ప్రజల కష్టాలను తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# శ్రీ చాముండేశ్వరి దేవి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలి



**- భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్న సాయి కొట్టే ప్రసాద్ దంపతులు**

**- దేవీ నవరాత్రుల సందర్భంగా పసుపు, కుంకుమ, సారె సమర్పణ**

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 17:**

దేవీ నవరాత్రుల పర్వదినాలను పురస్కరించుకుని శ్రీకాళహస్తి పట్టణంలోని భాస్కరపేటలో కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ చాముండేశ్వరి దేవి ఆలయంలో భక్తి పారవశ్యం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా శ్రీ సాయి కొట్టే ప్రసాద్ తన సతీమణితో కలిసి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగన్మాతకు సంప్రదాయబద్ధంగా పసుపు, కుంకుమ, సారె సమర్పించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.

శక్తిస్వరూపిణి అయిన శ్రీ చాముండేశ్వరి దేవి కరుణాకటాక్షాలు తమ కుటుంబంతో పాటు శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని దంపతులు ప్రార్థించారు. దేవీ నవరాత్రుల పవిత్ర సమయంలో అమ్మవారిని దర్శించుకోవడం ఆధ్యాత్మిక ఆనందాన్ని, మనశ్శాంతిని కలిగించిందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా లోకకల్యాణం కోసం, ప్రజలందరి సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సమృద్ధిగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. సమాజంలో శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.జగన్మాత శ్రీ చాముండేశ్వరి దేవి అనుగ్రహంతో శ్రీకాళహస్తి ప్రాంతం సుభిక్షంగా ఉండాలని, ప్రతి ఇంటా ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం నిండాలని భక్తులు ఆకాంక్షించారు. దేవీ నవరాత్రుల సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అమ్మవారి దర్శనాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# బంగారమ్మ గుడి వెనుక అక్రమ గ్రావెల్ దందా!

**- మూడు రోజులుగా యథేచ్ఛగా తవ్వకాలు.. అధికారుల పర్యవేక్షణ ఏదీ?**

**- చెరువులో జేసీబీలతో తవ్వకాలు.. ట్రాక్టర్లతో గ్రావెల్ తరలింపు!**

**- ప్రభుత్వ ఆదాయానికి గండి.. చెరువు మనుగడకు ముప్పు!**

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 17**

శ్రీకాళహస్తి పట్టణంలోని బంగారమ్మ గుడి వెనుకవైపున ఉన్న అప్పలాయగుంట చెరువులో అక్రమ గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్నాయనే ఆరోపణలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి. గత మూడు రోజులుగా జేసీబీలతో చెరువులో గ్రావెల్‌ను తవ్వి, ట్రాక్టర్ల ద్వారా యథేచ్ఛగా తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. చెరువుల పరిరక్షణకు నిబంధనలు ఉన్నప్పటికీ, వాటిని పట్టించుకోకుండా తవ్వకాలు సాగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.

పగలు, సాయంత్రం వేళల్లో తవ్వకాలు!

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అప్పలాయగుంట చెరువులో పగలు, సాయంత్రం వేళల్లో జేసీబీల సహాయంతో గ్రావెల్‌ను తవ్వి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నట్లు సమాచారం. వరుసగా మూడు రోజులుగా ఈ కార్యకలాపాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇంత బహిరంగంగా తవ్వకాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడంపై స్థానికులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.

ప్రభుత్వ ఆదాయానికి గండి.. చెరువుకు ముప్పు!

చెరువులు, నీటి వనరుల్లో అనుమతులు లేకుండా తవ్వకాలు చేపడితే పర్యావరణానికి, నీటి నిల్వ సామర్థ్యానికి నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. అప్పలాయగుంట చెరువులో



జరుగుతున్నాయని ఆరోపిస్తున్న తవ్వకాల వల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగడంతోపాటు, చెరువు స్వరూపం దెబ్బతినే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే చెరువులో లోతైన గుంతలు ఏర్పడినట్లు వారు చెబుతున్నారు.

అధికారులు స్పందించేది ఎప్పుడు?

చెరువుల పరిరక్షణ బాధ్యత సంబంధిత శాఖలపై ఉన్న నేపథ్యంలో.. అప్పలాయగుంట చెరువులో జరుగుతున్నాయని ఆరోపిస్తున్న గ్రావెల్ తవ్వకాలపై రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులు తక్షణమే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి, తవ్వకాలకు అనుమతులు ఉన్నాయా లేదా అన్నది నిర్ధారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అనుమతులు లేకుండా తవ్వకాలు జరుగుతున్నట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అక్రమంగా గ్రావెల్ తరలింపును అడ్డుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరిచి చెరువును పరిరక్షించేందుకు చర్యలు చేపడతారా? లేక అక్రమ తవ్వకాలు కొనసాగుతూనే ఉంటాయా? అన్నది వేచి చూడాలి.

# మత్స్యకార సంక్షేమ సమితి పట్టణ అధ్యక్షుడిగా గంగపుత్ర గాంధీ ఎన్నిక



**- నూతన అధ్యక్షుడికి డా. చంద్రప్ప ఘన సత్కారం.. హృదయపూర్వక అభినందనలు!**

**- మత్స్యకారుల అభ్యున్నతే లక్ష్యంగా సమష్టి కృషి చేయాలి సంక్షేమ కార్యక్రమాలపై చర్చ**

**శ్రీకాళహస్తి, పెన్ పవర్ ,అక్టోబర్ 17:**

శ్రీకాళహస్తి మత్స్యకార సంక్షేమ సమితి పట్టణ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గంగపుత్ర గాంధీకి డా. చంద్రప్ప హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలోని కావమ్మ గుడి వీధిలో ఉన్న శ్రీ కావమ్మ మందిరం వద్ద గంగపుత్ర గాంధీని శాలువాతో ఘనంగా సత్కరించి, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మత్స్యకార సంక్షేమ సమితి నూతన కార్యవర్గ ఎంపిక, సంఘం భవిష్యత్ కార్యాచరణ, మత్స్యకారుల సంక్షేమం, వారి అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఇరువురు చర్చించారు. మత్స్యకారుల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు సమష్టిగా ముందుకు సాగాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు.

అనంతరం గంగపుత్ర గాంధీ మాట్లాడుతూ, ఈ నెల 28, 29 తేదీల్లో మత్స్యకార సంక్షేమ సమితి సమావేశాన్ని నిర్వహించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మత్స్యకారుల సంక్షేమానికి సంబంధించిన కీలక అంశాలు, సంఘం భవిష్యత్ కార్యక్రమాలు, సభ్యుల అభిప్రాయాలు, సూచనలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశానికి బెస్త సంఘ పెద్దలు, ప్రముఖులు, సంఘ ప్రతినిధులు, మత్స్యకార సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని గాంధీ ప్రత్యేకంగా ఆహ్వానించారు. సంఘ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ విలువైన సూచనలు, సలహాలు అందించి సహకరించాలని కోరారు.మత్స్యకారుల ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ, వారి హక్కులు, సంక్షేమం, అభ్యున్నతికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా నూతన కార్యవర్గం పనిచేయాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# వానొస్తే చాలు.. రాజీవ్ నగర్ చెరువును తలపిస్తోంది!

**- రోడ్లపై మోకాళ్ల లోతు నీరు.. ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు**

**- డ్రైనేజీ వ్యవస్థను ప్రక్షాళన చేయాలి.. అధికారులకు స్థానికుల విజ్ఞప్తి**

**శ్రీకాళహస్తి ,పెన్ పవర్, అక్టోబర్ 17:**

వర్షం కురిస్తే చాలు.. రాజీవ్ నగర్‌లోని రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. వర్షపు నీరు రోడ్లపై నిలిచిపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రోడ్లపై మోకాళ్ల లోతు వరకు నీరు చేరడంతో పాదచారులు, ద్విచక్ర వాహనదారులు రాకపోకలు సాగించేందుకు నానా అవస్థలు పడుతున్నారు. ఎక్కడ గుంతలు ఉన్నాయో, ఎక్కడ రహదారి ఉందో తెలియని పరిస్థితి నెలకొనడంతో ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**చిన్నపాటి వర్షానికే జలమయంగా మారుతున్న రహదారులు!**

రాజీవ్ నగర్‌లో వర్షపు నీరు సక్రమంగా బయటకు



వెళ్లేందుకు అవసరమైన డ్రైనేజీ సౌకర్యాలు లేకపోవడం, ఉన్న కాలువల్లో నీరు సులభంగా ప్రవహించకపోవడం వల్లే ఈ సమస్య తలెత్తుతోందని స్థానికులు వాపోతున్నారు. వర్షం తగ్గిన తర్వాత కూడా రోడ్లపై నీరు నిలిచిపోవడంతో నిత్యావసర పనుల కోసం బయటకు వెళ్లే ప్రజలు, విద్యార్థులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**రోడ్లపై నిలిచిన నీటితో ప్రమాదాల భయం!**

రహదారులపై నీరు నిలిచిపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో రోడ్లపై ఉన్న గుంతలు కనిపించక వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే ప్రమాదం ఉందని చెబుతున్నారు. సమస్యను తాత్కాలికంగా పరిష్కరించే చర్యలతో సరిపెట్టకుండా, శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

**అధికారులు స్పందించాలి.. శాశ్వత పరిష్కారం చూపాలి!**

సంబంధిత అధికారులు వెంటనే రాజీవ్ నగర్‌లో పర్యటించి పరిస్థితిని పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. డ్రైనేజీ కాలువల్లో పేరుకుపోయిన మట్టి, చెత్తను తొలగించి, వర్షపు నీరు సులభంగా బయటకు వెళ్లేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అవసరమైన చోట కొత్త డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి, రహదారులపై నీరు నిలవకుండా శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

ప్రజల ఇబ్బందులను అధికారులు ఇప్పటికైనా గుర్తించి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి. ప్రతి వర్షానికీ రాజీవ్ నగర్ చెరువును తలపించే పరిస్థితి పునరావృతం కాకుండా, ప్రజలకు సురక్షితమైన రాకపోకలు కల్పించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# గ్రామాల్లో 'పల్లె నిద్ర' కార్యక్రమాలు

**- పోలీస్-ప్రజల విశ్వాసమే లక్ష్యం జిల్లా ఎస్పీ డా. అజిత వెజెండ్ల**

**నెల్లూరు అక్టోబర్ 17 పెన్ పవర్ నెల్లూరు బ్యూరో**

పట్టణ కార్పొరేషన్, మున్సిపాలిటీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ డా. అజిత వెజెండ్ల, IPS ఆదేశాల మేరకు, SPS నెల్లూరు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో 'పల్లె నిద్ర' కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని tidco హౌస్ నందు ఆత్మకూరు DSP ఆధ్వర్యంలో, కోట పోలీస్ స్టేషన్ పరిధిలో హరిజనవాడ నందు, గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో,పొదలకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామంలో రాత్రి బస చేస్తూ ప్రజలతో నేరుగా సమావేశమై వారి సమస్యలను తెలుసుకొని,రాబోవు ఎన్నికల గురించి చర్చించడం,శాంతిభద్రతలు, నేరాల నివారణ, భద్రతా అవగాహనపై చర్చిస్తున్నారు.

గ్రామస్తులకు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, డిజిటల్ అరెస్ట్, OTP మోసాలపై అవగాహన కల్పిస్తూ, అనుమానాస్పద కాల్స్ లేదా డబ్బు డిమాండ్లు వస్తే వెంటనే 112 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

అక్రమ కార్యకలాపాలు, మత్తు పదార్థాల విక్రయం, జూదం, గంజాయి వంటి చట్టవిరుద్ధ చర్యలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మహిళలు, బాలికల భద్రత, బాల్య వివాహాల నివారణ, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండటం, తల్లిదండ్రులు పిల్లల విద్యపై శ్రద్ధ వహించడం, సీసీ కెమెరాల ఏర్పాటు, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై కూడా అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. అజిత వెజెండ్ల, IPS



మాట్లాడుతూ, "పోలీస్–ప్రజల మధ్య విశ్వాసాన్ని బలోపేతం చేసి, ప్రజల సహకారంతో సురక్షిత సమాజ నిర్మాణమే 'పల్లె నిద్ర' కార్యక్రమం లక్ష్యం" అని తెలిపారు.

ఈ కార్యక్రమాల్లో సంబంధిత సబ్ డివిజన్ అధికారులు, సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నారి జన్మదిన వేడుకల్లో సేవా స్ఫూర్తి

**- మహదేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో 500 మందికి పైగా అన్నదానం**

**- అంబిలి స్వామి ఆశ్రమంలో ఘనంగా త్రిషికారెడ్డి 3వ జన్మదిన వేడుకలు**

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 17:**

పుట్టినరోజు వేడుకలను ఆడంబరాలకు దూరంగా, ఆపన్నులకు అన్నం పెట్టే సేవా కార్యక్రమాలతో జరుపుకుంటూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు ప్రముఖ సంఘసేవకులు, మహదేవ ట్రస్ట్ వ్యవస్థాపకులు కలవగుంట భరత్ రెడ్డి కుటుంబ సభ్యులు. ఆయన కుమార్తె చిన్నారి కలవగుంట త్రిషికారెడ్డి మూడవ జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం శ్రీకాళహస్తిలోని ప్రసిద్ధ అంబిలి స్వామి ఆశ్రమంలో మహదేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

శ్రీకాళహస్తీశ్వర స్వామివారి ఆలయానికి సమీపంలో ఉన్న అంబిలి స్వామి ఆశ్రమంలో నిర్వహించిన ఈ సేవా కార్యక్రమంలో ఆశ్రమంలో నివసిస్తున్న స్వాములు, వృద్ధులు, భక్తులు, స్థానిక పేదలకు ఆప్యాయంగా అన్నప్రసాదాన్ని అందించారు. అరటి



ఆకుల్లో భోజనాన్ని వడ్డించి, సుమారు 500 మందికి పైగా ఆకలిని తీర్చడం ద్వారా చిన్నారి జన్మదిన వేడుకలకు సేవా సుగంధాన్ని అద్దారు.

ఆడంబరాల కంటే సేవే మిన్న.. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడమే అసలైన ఆనందం అనే సందేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. చిన్నారి పుట్టినరోజును పురస్కరించుకుని నిర్వహించిన ఈ అన్నదానం ఆశ్రమంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపడంతో పాటు, సేవా భావానికి ప్రతీకగా నిలిచింది.

ఈ సందర్భంగా మహదేవ ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ.. "పుట్టినరోజు వేడుకలను ఆడంబరంగా కాకుండా, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం ద్వారా జరుపుకోవడం మా కుటుంబ ఆనవాయితీ. చిన్నారి త్రిషికారెడ్డి మూడవ ఏట అడుగుపెడుతున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకుని ఆమె పేరిట సేవా కార్యక్రమం నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉంది. అంబిలి స్వామి ఆశీస్సులు, శ్రీకాళహస్తీశ్వర స్వామివారి కరుణాకటాక్షాలతో చిన్నారి త్రిషికారెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం" అని తెలిపారు.

సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో మానవత్వం, దాతృత్వం, పరస్పర సహకారం వంటి విలువలను పెంపొందించవచ్చని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. చిన్నారి జన్మదినాన్ని సేవా కార్యక్రమంతో ముడిపెట్టి నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో అంబిలి స్వామి ఆశ్రమ నిర్వాహకులు, మహదేవ ట్రస్ట్ సభ్యులు, సీనియర్ పాత్రికేయులు చంద్రశేఖర్, బాలు, మోతీష్, ప్రభాకర్, కలవగుంట కుటుంబ సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు దివ్యదర్శనమిచ్చిన శ్రీ సింహ చండీశ్వరి దేవి!

**- శరన్నవరాత్రుల ఏడో రోజు కరిమారియమ్మ తల్లికి విశేష అలంకరణ**

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 17:**

శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శ్రీకాళహస్తి పట్టణంలోని బహుదూర్ పేట రాతిపనివారి వీధిలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ కరిమారియమ్మ తల్లి ఏడో రోజు శ్రీ సింహ చండీశ్వరి దేవి అలంకరణలో భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. అమ్మవారిని సింహ చండీశ్వరి దేవి రూపంలో సర్వాంగసుందరంగా అలంకరించడంతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.

శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి నిర్వహిస్తున్న విశేష అలంకరణలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. జగజ్జననిగా, భక్తుల పాలిట కొంగుబంగారంగా కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఆసక్తి చూపుతున్నారు. అమ్మవారి దివ్యరూపాన్ని దర్శించుకున్న భక్తులు భక్తిపారవశ్యంలో మునిగితేలుతున్నారు.

సింహ చండీశ్వరి దేవి అనుగ్రహంతో సకల శుభాలు కలగాలని ఆకాంక్షిస్తూడ

అమ్మవారి దివ్యమంగళ రూపాన్ని దర్శించుకున్న ప్రతి ఒక్కరికీ సుఖశాంతులు, సిరిసంపదలు, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు సిద్ధించాలని భక్తులు ప్రార్థిస్తున్నారు. ఆ జగజ్జనని కరుణాకటాక్షాలు ప్రతి కుటుంబంపై ప్రసరించి, ప్రజల జీవితాల్లో సంతోషం, శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షిస్తున్నారు. దుష్టశక్తులను సంహరించి, ధర్మాన్ని పరిరక్షించే ఆదిపరాశక్తి అమ్మవారి కృపతో సకల విఘ్నాలు తొలగి,



ప్రతి ఒక్కరికీ విజయాలు చేకూరాలని భక్తులు మనస్ఫూర్తిగా వేడుకుంటున్నారు. భక్తి, ఆధ్యాత్మికత, అమ్మవారి నామస్మరణతో బహుదూర్ పేట రాతిపనివారి వీధిలో నవరాత్రి సందడి నెలకొంది.

# 8వ వార్డ్ వైసిపిఅభ్యర్థిగా యానాది రెడ్డి నామినేషన్



**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఆగస్టు 17..**

బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ 8వ వార్డు కు వైసిపి కౌన్సిలర్ అభ్యర్థిగా కందుకూరు యానాది రెడ్డి శనివారం మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా యానాది రెడ్డి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో మున్సిపాలిటీ పరిధిలో జరిగిన అభివృద్ధి ప్రజల హృదయాలలో నిలిచిపోయిందని, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై ప్రజల విశ్వాసం అలాగే ఉందన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికలలో తనను కౌన్సిలర్ గా గెలిపించి ఎనిమిదవ వార్డు అభివృద్ధిలో భాగస్వామి చేయాలని ప్రజలను కోరారు.

## నెల్లూరు జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్ పార్టీలో కొట్లాటలు. డీసీసీ అధ్యక్షుడు డీసీసీ కమిటీ.



**నెల్లూరు**
**అక్టోబర్ 17 పెన్ పవర్ నెల్లూరు బ్యూరో**

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన ఉనికిని బలాన్ని అధికార ప్రతిపక్ష పార్టీలకు చూపించాలని మరియు ప్రజల్లో ఆదరణ పెంచుకోవడానికి నగరపాలక సంస్థ మేయర్ మరియు కార్పొరేటర్ అభ్యర్థుల ఎంపికను పూర్తి చేయడం కోసం AICC ప్రత్యేక ఎన్నికల కమిటీని ఏర్పాటు చేసింది.

ఈ సంధర్భంగా నెల్లూరు జిల్లాకు ఎన్నికల పరిశీలకురాలిగా విచ్చేసిన మాజీ కేంద్ర మంత్రి కిల్లి.కృపారాణి.

స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న ఆశావాహులు వారి వివరాలను ధరకాస్తు చేసుకోవాలని ప్రకటించడంతో పోటెత్తిన అభ్యర్థులు.

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నెల్లూరు జిల్లా నగరపాలక సంస్థ మేయర్ మరియు కార్పొరేటర్ అభ్యర్థుల ఎంపికల విషయంలో నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారపరెడ్డి. కిరణ్ కుమార్ రెడ్డిపై నెల్లూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ మరియు సీనియర్ నేతలు తీవ్ర అభ్యంతరాలను వ్యక్తం చేశారు.

పదే పదే షర్మిల పేరు చెప్పి నేతలను బయటపెట్టాలని చూస్తున్న డీసీసీ అధ్యక్షుడు నారపరెడ్డి.కిరణ్ కుమార్ రెడ్డిపై డీసీసీ కమిటీ సభ్యులు మరియు సీనియర్ నాయకులు ఒక్కసారిగా తిరుగుబాటు చేశారు.

నెల్లూరు జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు కొండా. అనిల్ కుమార్ నెల్లూరు నగర మేయర్ స్థానాన్ని దళితులకు కేటాయించి తనను మేయర్ అభ్యర్థిగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతూ చేసుకున్న ధరకాస్తును ఉద్దేశపూర్వకంగా నిరాకరించిన డీసీసీ అధ్యక్షుడు నారపరెడ్డి.కిరణ్ కుమార్ రెడ్డి కులహంకారంతో చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ డీసీసీ అధ్యక్షుడికి వ్యతిరేకంగా ఒక్కటైనా కాంగ్రెస్ పార్టీ.

ఒక దశలో సహనం కోల్పోయిన నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ మొత్తం డీసీసీ అధ్యక్షుడైన నారపరెడ్డి.కిరణ్ కుమార్ రెడ్డిపై ఒక్క సారిగా దాడికి యత్నించడంతో అప్రమత్తమైన ముఖ్య అతిథులు మరియు ఎన్నికల పరిశీలక కమిటీ సభ్యులు చొరవ తీసుకుని సర్దుబాటు చేయడానికి ప్రయత్నించారు.

అయినప్పటికీ డీసీసీ అధ్యక్షుడు నారపరెడ్డి.కిరణ్ కుమార్ రెడ్డి తన దురుసు మరియు అహంకారపూరిత వ్యాఖ్యలకు భగ్గుమన్న కాంగ్రెస్ నేతలు తమ ఆత్మ గౌరవాన్ని కాపాడుకునేందుకు తీవ్ర స్థాయిలో తోపులాట చేసి దళితుడైన కొండా.అనిల్ కుమార్ కు మద్దతుగా నిలిచారు.

పార్టీలో కష్టపడి పనిచేసిన నేతలకు సుముచి స్థానాన్ని ఇవ్వకుండా మొండిచెయ్యి చూపిస్తూ టికెట్ల కోసం లక్షల రూపాయలు డిమాండు చేస్తూ కాంగ్రెస్ నేతలను ఇబ్బందిపెట్టడం, కాంగ్రెస్ పార్టీయేతరుల నుంచి డబ్బు వసూలు చేసుకునేందుకు ఎన్నికల అభ్యర్థి ప్రకటిస్తామని ఆశజూపిస్తున్న నారపరెడ్డి. కిరణ్ కుమార్ రెడ్డి కుట్రను అడ్డుకున్న జిల్లా కాంగ్రెస్ నేతలు. సేవాదళ్ అధ్యక్షులు కొండా. అనిల్ కుమార్ మరియు నెల్లూరు జిల్లా కాంగ్రెస్ నేతలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ముఖం చాటేసి పారిపోయిన డీసీసీ అధ్యక్షుడు నారపరెడ్డి.కిరణ్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి మరియుప్రత్యేకఎన్నికలకమిటీసభ్యులుకిల్లి.కృపారాణి, నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ రాంగోపాల్‌రెడ్డి,పీసీసీఉపాధ్యక్షుడుఉడతా.వెంకట్రావు, నగర,రూరల్ ఇన్చార్జీలు,మండలాధ్యక్షులు మరియు అన్నీ అనుబంధ సంఘాల అధ్యక్షులు,కార్యకర్తలు పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మేయర్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన ఆనం విజయ్ కుమార్ రెడ్డి

**నెల్లూరు అక్టోబర్ 17 పెన్ పవర్ నెల్లూరు బ్యూరో**

నామినేషన్ వేసిన అనంతరం వైసిపి మేయర్ అభ్యర్థి ఆనం విజయకుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభ్యర్థులను తీవ్రంగా ఇబ్బందులు పెడుతుంది.

నెల్లూరు లో ఓ ముస్లిం అభ్యర్థి నామినేషన్ వేసేందుకు వెళ్లగా పోలీసులు సివిల్ డ్రెస్ లో వచ్చి కిడ్నాప్ చేశారు.పోలీసులను ఆశ్రయించినా న్యాయం జరగలేదు.నామినేషన్ వేసేందుకు అవసరం అయిన సర్టిఫికెట్ లు ప్రభుత్వ అధికారులు ఇవ్వడం లేదు.

కేసులు లేవని పోలీసులు NOC ఇచ్చి మళ్ళీ కేసులు ఉన్నాయి అని పోలీసు స్టేషన్ లో కూర్చోబెట్టారు.

ప్రతిపక్షం వాళ్ళు నామినేషన్ వేసేందుకు వస్తే ఒక్క వాహనం మాత్రం అనుమతి ఇచ్చారు..అధికార పార్టీ వాళ్లకు మాత్రం పదుల సంఖ్యలో వాహనాల్లో వచ్చి నామినేషన్ వేసేందుకు వచ్చారు.

కూటమి ఎన్నికలకు ముందర అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే అన్నీ మరిచిపోయారు.

జగన్ ప్రభుత్వం హయం లో ప్రజలకు ఎలా మంచి చేసారు ప్రస్తుతం కూటమి ప్రజలను ఎలా మోసం చేశారు అనే విషయం పై ప్రజల్లోకి వెళ్తాం.



ఎలక్షన్ కమిషన్ నిబంధనలు కు లోబడి ఎన్నికలు నిర్వహించాలి అని అధికారులను కోరుతాం.

కార్పొరేషన్ పరిధిలోని 72 వార్డుల్లో ప్రజలని ఒకటే అభ్యర్థన చేస్తాం మంచికి ఓటు వేయాలని కోరుతాం.

ఆనం కుటుంబం తరాలుగా డబ్బున్న వారితో పోరాటం చేస్తూ ఉంది...ఇప్పుడు నేను కూడా పెద్ద డబ్బున్న వారితో పోరాటానికి దిగాను ప్రజలు నన్ను ఆశీర్వదించాలని కోరుతున్న.

కూటమి ప్రభుత్వం అభ్యర్థులను తీవ్రంగా ఇబ్బందులు పెడుతుంది.నెల్లూరు లో ఓ ముస్లిం అభ్యర్థి నామినేషన్ వేసేందుకు వెళ్లగా పోలీసులు సివిల్ డ్రెస్ లో వచ్చి కిడ్నాప్ చేశారు.పోలీసులను ఆశ్రయించినా న్యాయం జరగలేదు.

నామినేషన్ వేసేందుకు అవసరం అయిన సర్టిఫికెట్ లు ప్రభుత్వ అధికారులు ఇవ్వడం లేదు.

కేసులు లేవని పోలీసులు NOC ఇచ్చి మళ్ళీ కేసులు ఉన్నాయి అని పోలీసు స్టేషన్ లో కూర్చోబెట్టారు.

ప్రతిపక్షం వాళ్ళు నామినేషన్ వేసేందుకు వస్తే ఒక్క వాహనం మాత్రం అనుమతి ఇచ్చారు..అధికార పార్టీ వాళ్లకు మాత్రం పదుల సంఖ్యలో వాహనాల్లో వచ్చి నామినేషన్ వేసేందుకు వచ్చారు.

కూటమి ఎన్నికలకు ముందర అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే అన్నీ మరిచిపోయారు

జగన్ ప్రభుత్వం హయం లో ప్రజలకు ఎలా మంచి చేసారు ప్రస్తుతం కూటమి ప్రజలను ఎలా మోసం చేశారు అనే విషయం పై ప్రజల్లోకి వెళ్తాం..

ఎలక్షన్ కమిషన్ నిబంధనలు కు లోబడి ఎన్నికలు నిర్వహించాలి అని అధికారులను కోరుతాం.

కార్పొరేషన్ పరిధిలోని 72 వార్డుల్లో ప్రజలని ఒకటే అభ్యర్థన చేస్తాం మంచికి ఓటు వేయాలని కోరుతాం...

ఆనం కుటుంబం తరాలుగా డబ్బున్న వారితో పోరాటం చేస్తూ ఉంది...ఇప్పుడు నేను కూడా పెద్ద డబ్బున్న వారితో పోరాటానికి దిగాను ప్రజలు నన్ను ఆశీర్వదించాలని కోరుతున్నానన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీలకు అవకాశం కల్పించాలని బీసీ నాయకుల డిమాండ్...

**- స్థానిక సంస్థల ఎన్నికల సీట్లు సర్దుబాటులో బీసీలకు అన్యాయం..**
**- జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించలేదని ఆవేదన...**

**పెళ్లకూరు,పెన్ పవర్, అక్టోబర్ 17**

సూళ్లూరుపేట నియోజకవర్గంలో 90 వేల మంది బీసీలు ఉండగా ఇప్పుడు జరుగుతున్న స్థానిక సంస్థల ఎంపీటీసీ, సర్పంచ్ ల ఎన్నికల్లో సీట్లు సర్దుబాటు విషయంలో అన్యాయం జరిగిందని తిరుపతి జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ అట్ల. కిషోర్ గౌడ్ అన్నారు. పెళ్లకూరు మండలంలో కనీసం 34 శాతం లో మూడు శాతం కూడా సీట్లు బీసీలకు కేటాయించలేదని కేవలం మూడు శాతం అవకాశం కల్పించలేదని బీసీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన రిజర్వేషన్ల ప్రకారం సూళ్లూరుపేట నియోజకవర్గం లో ని ఆరు మండలాల్లో 128 సర్పంచుల స్థానాల్లో కేవలం రెండు స్థానాల్లో మాత్రమే బీసీలకు అవకాశం కల్పించడం జరిగింది. పెళ్లకూరు 24 కి 0 దొరవారి సత్రం 22 కి 0 ఓజిలి 26 కి 1 నాయుడుపేట 19 కి 0 సూళ్లూరుపేట 19 కి 0 తడ 18 కి 2 స్థానాల్లో బీసీలకు కేటాయించారు. అదేవిధంగా నియోజకవర్గంలో మొత్తం 61 ఎంపీటీసీలు ఉండగా కేవలం ఒక చోట మాత్రమే బీసీలకు అవకాశం కల్పించారు. ఇది వెనకబడిన వర్గాలకు తీరని అవమానంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు ఎలక్షన్ కమిషన్ కేటాయించిన అన్ రిజర్వుడు స్థానాల్లో బీసీలకు అవకాశం కల్పించి తమ దాతృత్వాన్ని చాటుకోవాలని విజ్ఞప్తి చేశారు. తాము ఏ పార్టీకి వ్యతిరేకం కాదని అన్ని పార్టీల్లో ఉన్న పార్టీ జెండాలు



మోసిన బిసి నాయకులకు, కార్యకర్తలకు న్యాయం జరగాలనే ఉద్దేశంతోనే అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పురుషోత్తం గౌడ్, అట్ల. చంద్రశేఖర్, ఎస్.జగదీశ్వరయ్య, మన్నేపల్లి.శ్రీనివాసులు, బట్ట. చంద్రబాబు యాదవ్, నవీన్, వేలూరు. బాల గురవయ్య, మౌలీష్, రవితేజ, నవీన్, పురుషోత్తం పాల్గొన్నారు.

## బుచ్చిలో భారీగా నామినేషన్లు దాఖలు



**బుచ్చి రెడ్డిపాలెం పెన్ పవర్ అక్టోబర్ 17.**

మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా రెండవ రోజైన శనివారం బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ కార్యాలయంలో భారీగా నామినేషన్లు దాఖలు అయ్యాయి. కూటమి చైర్ పర్సన్ అభ్యర్థిగా దొడ్ల విజయలక్ష్మి నామినేషన్ వేయగా,బిజెపి కౌన్సిలర్ అభ్యర్థులుగా ముగ్గురు,వైసిపితరపున 21 మంది కౌన్సిలర్లుగా నామినేషన్లు వేశారు. దీంతో ఇప్పటివరకు మొత్తం 30 నామినేషన్లు దాఖలు అయినట్లు అధికారులు తెలిపారు.

కూటమి చైర్ పర్సన్ అభ్యర్థిగా దొడ్ల విజయలక్ష్మి

బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ చైర్ పర్సన్ కూటమి అభ్యర్థిగా ప్రస్తుత వవ్వేరు కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్ పర్సన్ దొడ్ల విజయలక్ష్మి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డితో కలిసి శనివారం మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మృదుస్వభావి, సేవా గుణం కలిగిన విజయలక్ష్మిని అధిష్టానం ఆదేశాలతో బలపరచడం జరిగిందన్నారు ఈ ఎన్నికలలో ప్రజలందరూ సహకరించి ఆమెను గెలిపించి మునిసిపాలిటీ అభివృద్ధికి దోహదపడాలని కోరారు.

విజయలక్ష్మి మాట్లాడుతూ తనకు చైర్ పర్సన్ టికెట్ కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు, లోకేష్ బాబుకు. అలాగే తన అభ్యర్థిత్వానికి సహకరించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈఎన్నికలలో తనను గెలిపించి మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగస్వామ్యం కలిగించాలని ప్రజలను కోరారు.

### పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారిని కలిసిన పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్

**పెన్ పవర్ అక్టోబర్ 17.**

తెలంగాణ పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారిని మర్యాదపూర్వకంగా హైదరాబాద్ వారి నివాసంలో కలిసి రాజీవ్ గాంధీ గారి అత్యంత సన్నిహితులు డిపి రాయ్ గారు రాసిన రాజీవ్ గాంధీ గారి జీవిత చరిత్ర పుస్తకంను బహుకరించిన లిపాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్

ఈ కార్యక్రమంలో రాచమల్ల రమేష్, చామల యువసేన సభ్యుడు మహమ్మద్ అతహర్ గారు, నిహాల్ గారు పాల్గొనడం జరిగింది.



## మేయర్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన రూప్ కుమార్ యాదవ్

**నెల్లూరు అక్టోబర్ 17 టెన్ పవర్ నెల్లూరు బ్యూరో**

నెల్లూరు కార్పొరేషన్ మేయర్ అభ్యర్థి గా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఇతర అందరి సహకారం తో తెలుగు దేశం అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశానని రూప్ కుమార్ యాదవ్ తెలిపారు.

28న జరిగే ఎన్నికల్లో నెల్లూరు నగర ప్రజలు ఆశీర్వదించ బోతున్నారు

కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, మంచి పాలన నన్ను భారీ మెజారిటీతో గెలిపిస్తాయి ఎంపీ వేమిరెడ్డి,మంత్రి నారాయణ,రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అండ దండలు తో భారీ మెజార్టీ తో గెలుస్తానని తెలియజేశారు.



## ఒడిశా నుంచి హైదరాబాద్‌కు గంజాయి అక్రమ రవాణా.. ముగ్గురు నిందితుల అరెస్ట్.

**నెల్లూరు అక్టోబర్ 17 టెన్ పవర్ నెల్లూరు బ్యూరో**

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 10.165 కిలోల ఎండు గంజాయితో పాటు మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.5 లక్షలుగా అంచనా వేశారు.

**పెట్రోలింగ్‌లో పట్టుబడిన నిందితులు**

17.10.2026న ఉదయం సుమారు 10:50 గంటలకు కేసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, జ్యోతిరావు పూలే సెంటర్ వద్ద అనుమానాస్పదంగా కనిపించిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని తనిఖీ చేశారు. వారి వద్ద ఉన్న రెండు బ్యాగులు, ఒక చేతి సంచిలో బ్రౌన్ రంగు టేపుతో ప్యాక్ చేసిన 10.165 కిలోల ఎండు గంజాయిని గుర్తించి స్వాధీనంచేసుకున్నారు.

ఒడిశానుంచికొనుగోలుచేసిహైదరాబాద్‌లోవిక్రయించేందుకుట పోలీసులవిచారణలో నిందితులు ఒడిశా రాష్ట్రానికి వెళ్లి గంజాయిని కొనుగోలు చేసి, చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారుచేసిహైదరాబాద్‌లోవిక్రయించడంద్వారా లాభాలు పొందాలని ప్రణాళిక వేసుకున్నట్లు వెల్లడించారు.

అరెస్టయిన నిందితుల వివరాలు



1. కుమ్మరి నితిన్, 23 సంవత్సరాలు, హరిజనవాడ, ఓల్డ్ అల్వాల్, హైదరాబాద్.
2. తాండ్ర బాలకృష్ణ21సంవత్సరాలు, ఉప్పరపల్లి గ్రామం, షామీర్పేట మండలం, మేడ్చల్ జిల్లా.
3. జేజ అభినాష్, 21 సంవత్సరాలు, ఉప్పరపల్లి గ్రామం, షామీర్పేట మండలం, మేడ్చల్ జిల్లా.

గంజాయి అక్రమ రవాణాపై కఠిన చర్యలు

గంజాయివంటిమాదకద్రవ్యాలఅక్రమ రవాణా, విక్రయం, వినియోగం చట్టరీత్యా నేరమని పోలీసులు తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గంజాయి అక్రమ రవాణా లేదా విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిసినవారు పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారికి రూ.5,000 నగదు బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు

## నోముల గ్రామంలో దుర్గామాతను దర్శించుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం

**నెల్లూరు అక్టోబర్ 17 టెన్ పవర్ నెల్లూరు బ్యూరో**

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నకిరేకల్ మండలం నోముల గ్రామంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గామాతను ప్రభుత్వ విప్, నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల వీరేశం శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు మరియు అర్చనలు నిర్వహించారు.

అనంతరం ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలందరూ దుర్గాదేవి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ప్రతి ఇల్లూ పాడిపంటలతో విలసిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను ఆయన అభినందించారు.ఈ సందర్భంగా దేవి



నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే వేముల వీరేశం గారిని శాలువాతో ఘనంగా సన్మానించి, అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## అనాథ బాలికకు అన్నగా అండ.. కేసముద్రం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ భరోసా



**నెల్లూరు అక్టోబర్ 17 టెన్ పవర్ నెల్లూరు బ్యూరో**

కేసముద్రం, అక్టోబరు 12: కన్నవారికి దూరమై , నాయనమ్మే సర్వస్వంగా బతుకుతున్న ఆ బాలికకు ఆ ఆసరా కూడా దూరమైంది. దీంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న బొద్దుల అఖిలకు కేసముద్రం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిలువేరుసమ్మయ్యగౌడ్అండగానిలిచారు.'నువ్వుఒంటరిదానివికాదు..నీకుఅన్నగానేనున్నా'అంటూఆప్యాయంగా భరోసానిచ్చారు.అంతటితోఆగకుండాఆకుటుంబానికి ఒక క్వింటాల్ బియ్యం, రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన బొద్దుల అఖిల జీవితం చిన్ననాటి నుంచే విషాదాలతో నిండిపోయింది. అఖిల తల్లి,తండ్రి బొద్దుల శ్రీనివాస్ రెండేళ్ల వయసులోనే దూరమై కన్నవారి ప్రేమను కోల్పోయి అనాధలాగా మిగలాగా అప్పటి నుంచి నాయనమ్మ స్వరాజ్యం ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ అఖిలను అల్లారుముద్దుగా పెంచి పోషించింది. తనకు ఉన్నదంతా మనవరాలి భవిష్యత్తేనని భావించి, ఆమె చదువుకు అండగా నిలిచింది.నాయనమ్మ ప్రోత్సాహంతో చదువులో రాణించిన అఖిల కాట్రపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతిని ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించింది. ప్రస్తుతం వరంగల్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ విద్యాసంస్థలో ఉన్నత విద్య అభ్యసిస్తోంది. ఇలాంటి సమయంలో నాయనమ్మ స్వరాజ్యం మరణించడంతో అఖిలకు దిక్కెవరనే ప్రశ్న ఎదురైంది. తనను కంటికి రెప్పలా కాపాడిన నాయనమ్మ దూరం కావడంతో ఆ బాలిక కన్నీరుమున్నీరైంది.సర్వస్వం నాయనమ్మే అనుకొని బ్రతుకుతున్న అఖిల చివరకు ఆమెకే తలకొరివి పెట్టాల్సిన కన్నీటి సముద్రం లో పడేసాడు దేవుడు అని గ్రామ ప్రజలు పాప ను చూసి కన్నీటి పర్యంతం అవుతున్నారు దీనితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయిఅఖిలకు అన్నగా అండగా సమ్మయ్య గౌడ్

అఖిల నాయనమ్మ స్వరాజ్యం మరణవార్త ను కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జల్లె యాకంభ్రం, ప్రభాకర్ ద్వారా తెలుసుకున్న కేసముద్రం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ వెంటనే కాట్రపల్లి గ్రామానికి చేరుకున్నారు. నాయనమ్మను కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న అఖిలను పరామర్శించి ధైర్యం చెప్పారు. 'నువ్వు ఒంటరిదానివి కావు.. నీకు ఒక అన్నగా నేను అండగా ఉంటాను. నీ చదువు, భవిష్యత్తు విషయంలో నీకు తోడుగా నిలుస్తాను'అంటూభరోసానిచ్చారు.అంతేకాకుండాఆకుటుంబానికి ఒకక్వింటాల్‌బియ్యం,రెండునెలలకుసరిపడానిత్యావసర సరుకులనుఅందజేశారు.ఆపదలోఉన్నకుటుంబానికితక్షణసహాయం అందించడంతోపాటుబాలికభవిష్యత్తుపైభరోసాకల్పించారు.గ్రామ పెద్దలు,కులసంఘంనాయికులతోకలిసిఅంత్యక్రియలనిర్వహణలోనూభాగస్వామ్యమయ్యారు.ధనముంటే సరిపోదు.. ఆపదలో ఆదుకునే గుణముండాలి.

ఈ సందర్భంగా పీసీసీ సభ్యుడు గుగులోత్ దస్రు నాయక్ మాట్లాడుతూ, కేవలం ధనం ఉంటే సరిపోదని, కష్టాల్లో ఉన్నవారిని ఆదుకునే మంచి మనసు ఉండాలని పేర్కొన్నారు. నాయనమ్మను కోల్పోయి అనాథగా మిగిలిన బాలికకు అన్నగా అండగా నిలవడంతో పాటు, ఆమె కుటుంబానికి నిత్యావసర సరుకులు అందించిన చిలువేరు సమ్మయ్య గౌడ్ సేవాభావాన్ని అభినందించారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

సర్పంచ్ ఎదురబోయిన సురయ్య,జల్లె యాకాంభ్రం మాట్లాడుతూ మన కేసముద్రం లోనే కాకుండా మండలం లోని అన్ని గ్రామాల్లో ఏ కాదుభీదవాడి ఇంట్లో విషాదం జరిగినా, ఆపదలో ఉన్నా సమ్మిగౌడ్ దృష్టికి తీసుకెళ్లండి అనే రీతిలో సమ్మిగౌడ్ సేవలు ఉన్నాయని,బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్న సమ్మన్న సేవలు మరువలేనివి అన్నారు..అఖిలకు భవిష్యత్తులోనూ తోడ్పాటు అందిస్తామని తెలిపారు. నాయనమ్మను కోల్పోయిన బాలికకు ఆప్యాయతను పంచుతూ, ఆమె కుటుంబానికి నిత్యావసర సరుకులు అందించిన చిలువేరు సమ్మయ్య గౌడ్ స్పందనపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సామల నర్సయ్య ఉపసర్పంచ్ షాగంటి యాదగిరి, సిరికొండ మల్లయ్య, పుట్ట ప్రభాకర్, జాటోత్ లక్ష్మణ్, రుద్ర యాదగిరి, దాసరి శ్రీనివాస్, బేతూ సత్యం, సాంబారి వీరాస్వామి, కర్పూరపు వెంకటేశ్వర్లు, నల్లగొప్పుల సాయిలు, బోదాసు చంద్రయ్య, సిరికొండ వెంకన్న, అడప రవీందర్, ఓర్సు ముత్తయ్య, నాయిని స్వామి, యెడల్లి దేవరాజు,దేవులపల్లి కట్టయ్య,జినుకల శ్రావన్, నూణావత్ మాను, పాలికోజు బీష్మచారి మరియు కాంగ్రెస్ పార్టీ పెద్దలు, పద్మశాలి కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల లో శ్రీ గాయత్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో కమల అర్చన పూజలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న అడువాల జ్యోతి లక్ష్మణ్




అక్టోబర్ 17 టెన్ పవర్ నెల్లూరు బ్యూరో

జగిత్యాల పట్టణంలోని భక్త మార్కండేయ దేవాలయంలో శ్రీ గాయత్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈసందర్భంగాశుక్రవారంసాయంత్రం నిర్వహించినకమలఅర్చన పూజా కార్యక్రమంలో జగిత్యాల మాజీమున్సిపల్చైర్పర్సన్అడువాలజ్యోతిలక్ష్మణ్పాల్గొనిఅమ్మవారినిదర్శించుకున్నారు

ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటున్నారు. అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొనడం కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి.




అక్టోబర్ 17 టెన్ పవర్ నెల్లూరు బ్యూరో

శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వ్యాధిగ్రస్తులకు అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు తెలుసుకున్నారు. హాజరు పట్టికను, వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులను, లక్ష్యాల సాధన పురోగతిని పరిశీలించారు. జిల్లాలో అమలవుతున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా సాధించాలని, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని మరియు సిబ్బందిని ఆదేశించారు. గర్భిణీ స్త్రీల నమోదు, తల్లి–శిశు ఆరోగ్య సంరక్షణ, చిన్నపిల్లల సంపూర్ణ టీకాల కార్యక్రమం, సీజనల్ వ్యాధుల నియంత్రణ వంటి ఆరోగ్య కార్యక్రమాల అమలుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, అన్ని ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో సాధించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ సూచించారు.

## మహబూబాబాద్ మున్సిపాలిటీ

### 16వ వార్డు లో రూ.4 కోట్లతో బతుకమ్మ ఘాట్ నిర్మాణానికి శంకుస్థాపన




అక్టోబర్ 17 టెన్ పవర్ నెల్లూరు బ్యూరో

మహబూబాబాద్ పట్టణంలోని 16వ వార్డు, ఏటిగడ్డ తండా సమీపంలోని మున్నేరు వాగు వద్ద రూ.4 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బతుకమ్మ ఘాట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్,మున్సిపల్ చైర్పర్సన్ గు గులోతు జ్యోతి రమేష్మున్సిపల్ వైస్ చైర్మన్ సుర్నపు సోమయ్య పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం 16వ వార్డు కౌన్సిలర్ బానోత్ పద్మ సీతారాం నాయక్ అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు ఘనంగా, సౌకర్యవంతంగా నిర్వహించుకునేందుకు బతుకమ్మ ఘాట్ నిర్మాణం ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది. మున్నేరు వాగు పరిసరాల్లో ఈ ఘాట్ నిర్మాణం పూర్తయితే బతుకమ్మ నిమజ్జన కార్యక్రమాలకు మెరుగైన సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. మహిళలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, తెలంగాణ పూల పండుగైన బతుకమ్మ వైభవాన్ని మరింత చాటిచెప్పేందుకు ఈ నిర్మాణం దోహదపడనుంది.

16వ వార్డు ప్రజల అవసరాలు, మహిళల సౌకర్యాలు, స్థానిక అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ బతుకమ్మ ఘాట్ నిర్మాణం చేపట్టడం స్వాగతించదగిన పరిణామం. ప్రజలకు ఉపయోగపడే మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించే ఇలాంటి నిర్మాణాలు పట్టణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు

పట్టణంలో ఔటర్ రింగ్ రోడ్డుకు 350 కోట్లు, తాగునీటి అవసరాల కోసం రూ.20 కోట్లు, సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.69 కోట్లు, విద్యారంగ అభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. మహబూబాబాద్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ బానోత్ పద్మ సీతారాం నాయక్ మాట్లాడుతూ, 16వ వార్డు ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించడం, మహిళలు పండుగలను సంతోషంగా జరుపుకునేందుకు అవసరమైన వసతులు అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు..

బతుకమ్మ ఘాట్ నిర్మాణం పూర్తయితే వార్డు ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.

రూ.4 కోట్లతో నిర్మించనున్న బతుకమ్మ ఘాట్ మహబూబాబాద్ పట్టణ అభివృద్ధిలో ఒక ముఖ్యమైన అడుగుగా నిలవనుంది. ఈ నిర్మాణ పనులు నాణ్యతతో, నిర్ణీత సమయంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్థానిక ప్రజలు ఆకాంక్షిస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ వినోద్ కుమార్ డి ఈ ఉపేందర్ ..ఏ ఈ కుమార్

15వ వార్డు కౌన్సిలర్ బానోత్ బాబు 2వ వార్డు కౌన్సిలర్ అంబాల శివ

3వ వార్డు కౌన్సిలర్ కొరవి రజీత, బోళ్ల రాజు, పద్మం ప్రవీణ్.నిమ్మల శ్రీను,ఎడ్ల రవి.ఖలీల్. గుగులోత్ వెంకటి.సిపిఎం పార్టీ ఒన్ టౌన్ కార్యదర్శి రావుల రాజు, బానోత్ ప్రకాష్, లక్ష్మయ్య, లింగ, సారయ్య, సుమన్, సాయి ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రెంటచింతల మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం మహోత్సవం

టెన్ పవర్ నెల్లూరు బ్యూరో అక్టోబర్ 18

రెంటచింతల :మండల నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని శనివారం సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాల ఆడిటోరియంలో అటహాసంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా జి జనార్ధన్ రావుని ఏకగ్రీవంగా ఎన్నుకోగా. ఉపాధ్యక్షులుగా ఎస్ కే. నాగూర్ షరీఫ్ ,జి బాబురావు. ప్రధాన కార్యదర్శిలుగా ,దేగల మహేష్, కే. శ్రీ రామ్ మూర్తి ,గౌర అధ్యక్షులుగా అంజిరెడ్డి .కార్యదర్శులుగా ఏ కోటేశ్వరరావు ,పి మనోహర్ రావు , కోశాధికారి వై కేదార్నాథ్, సలహాదారునిగా కే అంజి లను ఎన్నికయ్యారు సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాల ఆడిటోరియంలో శనివారం ప్రమాణస్వీకారం మహోత్సవాన్ని అతిథుల మధ్య అటహాసంగా నిర్వహించారు ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథులుగా ఫాదర్ గోవిందు బాలస్వామి ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి వి మురళి ,ఐజేయు సభ్యులు జి శ్రీనివాసరావు ,ఎంఎస్ నాగేశ్వరరావు ,కొత్తమాసు శ్రీరామ్మూర్తి ,అక్బర్ ,ఆది విష్ణు ,ఖాన్ ,వెంకట్ ,తుమ్మ రాజారెడ్డి ,తదితరులు పాల్గొన్నారు

## మైతపుర్ గానేగుట్ట పై వున్నా మహాలక్ష్మి అవతారంలో కనకదుర్గమ్మ శ్రీగిరిగుట్టపై 200 మంది మాత లచే కుంకుమార్చన



అక్టోబర్ 17 టెన్ పవర్ నెల్లూరు బ్యూరో

జగిత్యాల జిల్లాలోని రాయికల్ మండలం లోని మహితాపూర్ గన్నెగుట్టపై ఉన్న కనకదుర్గమ్మ వారి ఆలయంలో దుర్గ సరోన్నవరాత్రి ఉత్సవాలు భాగంగా ఈరోజు ఏడవ రోజు కనకదుర్గమ్మ అమ్మవారిని మహాలక్ష్మి అవతారంలో అందంగా అలంకరణ చేసి వచ్చిన భక్తులకు దర్శనాన్ని కలిగించారు

ఈరోజుఆలయంనందు200 మాతల,మహిళలచే కుంకుమ పూజ ఆలయ ప్రధాన అర్చకులు క్యాసినురి మఠం జగదీశ్వర శాస్త్రి ఆధ్వర్యంలో అర్చకులుఈశ్వర్ రంజిత్ పర్యవేక్షణలో కుంకుమ పూజను 200 మాతలచే ఘనంగా నిర్వహించారు ఈరోజుకుంకుమ పూజలో వచ్చిన మాతలందరికీ గ్రామానికి చెందిన మిట్టపల్లి శ్రీధర్ ఇందు దంపతులచే ఉచితంగా కుంకుమ పూజ సామాగ్రి అందజేశారు అలాగే



కనకదుర్గమ్మ అమ్మవారి మహాలక్ష్మి అమ్మవారికి దొంగలింగారెడ్డి కవిత దంపతులపట్టుచీరనుఅందజేశారు దేశవ్యాప్తంగా నవదుర్గలలో ఒకటైన కాలరాత్రి దేవిని పూజిస్తారు ఈ రోజున దుర్గమను అష్టలక్ష్ముల స్వరూపమైన మహాలక్ష్మి గా అలంకరిస్తారు

ఈ రూపంలో అమ్మవారిని పూజిస్తే దరిద్రం తొలగిపోయి దాన ధాన్యాలు వ్యాపార అభివృద్ధి కలుగుతుందని భక్తుల అపార నమ్మకం కొన్ని సంవత్సరాలలో ఏడవ రోజు మూల నక్షత్రం తిథిని చూసి అమ్మవారిని చదువుల తల్లి అయిన సరస్వతి దేవిగా అలంకరించి అక్షరాభ్యాసాలు మరియు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలోని ప్రముఖ ఆలయాలలోముఖ్యంగావిజయవాడఇంద్రకీలాద్రిపై సాంప్రదాయాన్ని బట్టి అమ్మవారిని మహాలక్ష్మి దేవిగా లేదా సరస్వతి దేవిగా మూల నక్షత్రం స్థితిని బట్టి భక్తులకు దర్శనమిస్తారు

దట్టమైన చీకటి నల్లని శిరోధం విరబోసిన జుట్టు భయంకరమైనమూడుకర్నూలుశ్వాసపేర్చినప్పుడు ముక్కురంధ్రాలనుండిఅగ్నిజ్వాలలువచ్చేరూపంఈరోజుకనకదుర్గమ్మఅమ్మవారికాలరాత్రిదేవి అమ్మవారుగాడిదనువాహనంగాచేసుకొనినాలుగుచేతుల లోఖడ్గంలోహపుముళ్ళధరించిభయంకరంగాకనిపించిన ప్పటికీభక్తులకుశుభాలనుప్రసాదించే తల్లి కాబట్టి ఈమెను శాభాంబారి అని కూడా పిలుస్తారు.

చీకటిని అజ్ఞానాన్ని భయాలను మరియు గ్రహదోషాలను ముఖ్యంగా సనిగ్రాహ దోషాలను తొలగించడానికి కాలరాత్రి దేవిని ఆరాధిస్తారు అమ్మవారికి బెల్లం లేదా బెల్లంలో చేసిన పిండివంటలను నైవేద్యంగా సమర్పిస్తారు

ఈరోజు కనకదుర్గమ్మ అమ్మవారి లో జరిగిన కుంకుమార్చనలో 200 పైగా మాతలచే ఘనంగా కుంకుమార్చన నిర్వహించారు ఈ కుంకుమార్చన పూజా కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు మాతలు, రాయికల్ మండలంలోని వివిధ గ్రామాలప్రజలుమరియు చుట్టుప్రక్క మండలాలను కోరుట్ల మల్లాపూర్ మేడిపల్లి మండలాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు భక్తులు 2000 మందిపైగా వచ్చి దర్శన సౌభాగ్యం కల్పించారు భవాని దీక్ష స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈరోజు వచ్చిన భక్తులందరికీ గ్రామంలో ఉన్న వై ఏఫ్ వై యూత్ వారు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమము నిర్వహించారు

## డిండి. ఆర్.టి. ఐ. ఏ. ఎస్. నాగర్ కర్నూల్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక నూతన కమిటీ సభ్యులకు నియామక ఉత్తర్వులు అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు

అక్టోబర్ 17 టెన్ పవర్ నెల్లూరు బ్యూరో

నాగర్ కర్నూల్ జిల్లాలో సమాచార హక్కు చట్టం-2005పై వదలకుఅవగాహన కల్పించడం. పారదర్శక పాలనను ప్రోత్సహించడం. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం వంటి లక్ష్యంతో రైతు ఇన్ఫర్మేషన్ యాక్టివిస్ట్ సొసైటీ (ఆర్. టి .ఐ ఏ. ఎస్.) ఆధ్వర్యంలో గుండ్లపల్లి (డిండి ప్రాజెక్ట్) ఐ బి గెస్ట్ హౌస్ లో జిల్లా నూతన కమిటీసభ్యులుఎంపిక కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్.టి.ఐ.ఏ.ఎస్. రాష్ట్ర అధ్యక్షులు డా. కొర్ర కిషన్ నాయక్ నూతన కమిటీ సభ్యులకు నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం -2005 ద్వారా ప్రజలకు అందుబాటులో ఉన్న హక్కులపై అవగాహన కల్పిస్తూ. చట్టపరిధిలోసమస్యలపరిష్కారానికిబాధ్యతాయ ుతంగాకృషిచేయాలనిసభ్యులకుసూచించారుడా.ఎం.డిజి లానిపాల్గొన్నారు.

నూతనంగా నియామక ఉత్తర్వులు స్వీకరించిన నాగర్కర్నూల్ జిల్లా కమిటీ సభ్యులు వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా అధ్యక్షులు : కటికర్ల లింగమయ్య జిల్లా ఉపాధ్యక్షులు : దర్శ రామకృష్ణ జిల్లా ప్రచారకార్యదర్శి :కొంపల్లి

వేణుగోపాల్.అచ్చంపేటనియోజకవర్గంఉపాధ్యక్షులు: కొత్త కిరణ్ కుమార్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి : సంతోష్ నియోజకవర్గ కార్యదర్శి: దొడ్ల పరమేష్ యాదవ్ నియోజకవర్గ కార్యదర్శి : చంద్రశేఖర్ ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు సంస్థఅనుగుణంగా పనిచేస్తూ సమాచార హక్కుచట్టంపైప్రజల్లోచైతన్యంపెంపొందించేందుకు కృషి చేయాలని నిర్ణయించారు ప్రజలకు చట్టపరమైనమార్గంలోసమాచారాన్నిపొందడంలోఅవగాహనకల్పించడంలో.ప్రభుత్వకార్యాలయంలో



పారదర్శకతమరియుజవాబుదారుతనాన్ని ప్రోత్సహించడంవంటికార్యాలయాలకుప్రాధాన్యతఇవ్వాలనికోరారుఈకార్యక్రమంలో(ఆర్.టి .ఐ.ఏ.ఎస్) ప్రతినిధులు జిల్లా మరియు నియోజకవర్గ కమిటీ సభ్యులు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎల్ నీ నో ప్రభావంతో ఏర్పడే నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యత




- ఫామ్ పాండ్స్ నిర్మాణంతో రైతులకు ప్రయోజనం
- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

అక్టోబర్ 17 టెన్ పవర్ నెల్లూరు బ్యూరో

ఎల్ నీ నో ప్రభావంతో వర్షపాతం తగ్గడం, అధిక ఉష్ణోగ్రతలు, నీటి ఎద్దడి వంటి పరిస్థితులు ఎదురయ్యే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని, భవిష్యత్తులో నీటి



కొరతను అధిగమించేందుకు నీటి సంరక్షణ పనులను విస్తృతంగా చేపట్టాల్సిన అవసరం ఉందని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులు సూచించారు.

శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఎంపీడీవో లు, గ్రామ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ల తో సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ..వీబీజీ రామ్ జీ ఉపాధి హామీ పథకం కింద నిబంధనలకు అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణకు ఉపయోగపడే నీటి గుంతలు, ఫామ్ పాండ్స్, వర్షపు నీటి నిల్వ నిర్మాణాలు, ఇంకుడు గుంతలు వంటి పనులను చేపట్టడం ద్వారా వర్షపు నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవచ్చన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనుల ద్వారా కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు సహజ వనరుల సంరక్షణకు తోడ్పడలన్నారు.

ఎల్ నీ నో ప్రభావం వల్ల తలెత్తే వాతావరణ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు నీటి సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, భూగర్భ జలాల పెంపుపై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాసరావు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## గోకవరం దేవిచౌక్ కనకదుర్గమ్మ వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గారి దంపతులు..

### పూర్ణకలశంతో ఘన స్వాగతం పలికిన ఆలయ అర్చకులు, కంబాల శ్రీనివాసరావు, కూటమి నాయకులు

అక్టోబర్ 17 టెన్ పవర్ నెల్లూరు బ్యూరో

తూర్పుగోదావరి జిల్లా, జగ్గంపేట నియోజకవర్గం గోకవరందేవిచౌక్లోకొలువైనశ్రీశ్రీ కనకదుర్గమ్మ వారి24వశరన్నవరాత్రిమహోత్సవాల సందర్భంగా జగ్గంపేటఎమ్మెల్యేజ్యోతునెహ్రూగారుతనసతీమణితోకలిసిశనివారంఅమ్మవారినిదర్శించుకున్నారు.

ఈసందర్భంగాఆలయంలోఅమ్మవారినిదర్శించుకుని,ప్రత్యేకపూజలునిర్వహించిఅమ్మవారి ఆశీస్సులు పొందారు.

ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గారిదంపతులకుఆలయఅర్చకులు పూర్ణకలశంతో స్వాగతం పలికారు.

వారితోపాటువిశ్వహిందూధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాసరావు గారు, కూటమి నాయకులు, ఆలయ సేవలు, గ్రామ పెద్దలు ఎమ్మెల్యే దంపతులకు ఘన స్వాగతం పలికారు.



## ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారిని కలిసిన పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్



అక్టోబర్ 17 టెన్ పవర్ నెల్లూరు బ్యూరో

భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా గచ్చిబౌలి వారి నివాసంలో కలిసి రాజీవ్ గాంధీ గారి అత్యంత సన్నిహితులు ఋా రాయ్ గారు రాసిన రాజీవ్ గాంధీ గారి జీవిత చరిత్ర పుస్తకంను బహుకరించిన పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ గారు

ఈ కార్యక్రమంలో రాచమల్ల రమేష్, చామల యువసేన సభ్యుడు మహమ్మద్ అతహర్ , నిహాల్ గారు పాల్గొనడం జరిగింది.

# పులివెందులలో హైటెన్షన్.. గాలిలోకి పోలీసుల కాల్పులు




**విజయవాడ అక్టోబరు 17 పెన్ పవర్:** మాజీ సీఎం జగన్మోహనరెడ్డి సొంత నియోజకవర్గం పులివెందులలో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. మున్సిపల్ ఎన్నికలకు నామినేషన్లు సందర్భంగా అధికార, విపక్షాల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. దీంతో పరిస్థితులను అదుపు చేసేందుకు పోలీసులు ముందుగా టియర్ గ్యాస్ ప్రయోగించారని చెబుతున్నారు. అప్పటికీ ఉద్రిక్తతలు సద్దుమణగకపోవడంతో గాలిలోకి కాల్పులు జరిపారని చెబుతున్నారు. పోలీసులు ఆరు రౌండ్ల కాల్పులు జరపడంతో పలువురు గాయపడ్డారని అంటున్నారు. ఈ ఘటనకు అధికార టీడీపీదే బాధ్యత అంటూ ఎంపీ అవినాశ్ రెడ్డి ఆరోపించారు. వైసీపీ అభ్యర్థులు నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటున్నారనే సమాచారంతో ఆయన నామినేషన్ సెంటర్ వద్దకు వచ్చారు.పులివెందులలో హై టెన్షన్ నెలకొంది. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి సొంత నియోజకవర్గం కావడంతో ఈ స్థానంపై అధికార పార్టీ గట్టిగా ఫోకస్ చేసింది. పులివెందులలో గెలిచి పరువు నిలబెట్టుకోవాలని భావిస్తున్న విపక్ష వైసీపీ తన సర్వశక్తులు ఒడ్డుతోంది. దీంతో శనివారం నామినేషన్ల దాఖలు సమయంలో బలప్రదర్శనకు దిగిందని అంటున్నారు. దీంతో టీడీపీ శ్రేణులు కూడా భారీగానే తరలివచ్చినట్లు చెబుతున్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు వైసీపీ అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు లోపలకు వెళ్లేందుకు ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకున్నారని ఆరోపిస్తున్నారు.

నామినేషన్ కేంద్రం వద్ద ఉన్న పోలీసులతోనే వైసీపీ నాయకులు గొడవ పడుతున్నారని తెలియడంతో పట్టణంలోనే ఉన్న ఎంపీ అవినాశ్ రెడ్డి హుటాహుటిన అక్కడకు చేరుకున్నారని ప్రచారం జరుగుతోంది. ఎంపీ వచ్చిన తర్వాత గొడవ మరింత ఎక్కువ అయిందని అంటున్నారు. దీంతో పోలీసులు టియర్ గ్యాస్ తోపాటు గాలిలోకి కాల్పులు జరిపారని చెబుతున్నారు. ఈ ఘటనలో తమ కార్యకర్తలకు గాయాలు అయ్యాయని ఎంపీ అవినాశ్ రెడ్డి మీడియాకు తెలిపారు. రాష్ట్రంలో పోలిసింగ్ అధ్వానంగా తయారైందని ఈ ఘటనతో రుజువైందని ఆయన విమర్శించారు. తాము పోలీసులతో పోరాడాల్సివస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మరోవైపు మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చోటుచేసుకుంటున్న పరిణామాలపై సాధారణ ప్రజానీకం తీవ్ర ఆందోళనకు గురవుతోంది. నామినేషన్ల సమయంలోనే ఈ స్థాయిలో యుద్ధ వాతావరణం ఉండటంతో రానున్న రోజుల్లో పరిస్థితులు ఇంకెంత దారుణంగా తయారవుతాయోనని ఆవేదన చెందుతున్నారు. ప్రధానంగా ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతుండటంతో ఎన్నికల సంఘం కూడా ప్రత్యేకంగా దృష్టి పెట్టిందని చెబుతున్నారు. ఈ పరిస్థితులను అధిగమించి ఎన్నికలు శాంతియుతంగా ముగిసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# వంగవీటి బ్రాండ్ ఇక జనసేన సొంతం..

# డిప్యూటీ సీఎం ద్విముఖ వ్యూహం!



**విజయవాడ అక్టోబరు 17 పెన్ పవర్:** స్థానిక ఎన్నికల సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాజకీయ వ్యూహాలు ఆసక్తి రేపుతున్నాయి. పార్టీని రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేసుకోవడంతోపాటు తన సొంత సామాజిక వర్గం మొత్తాన్ని తనవైపు తిప్పుకునేలా పవన్ పావులు కదుపుతున్నారని అంటున్నారు. స్థానిక ఎన్నికలు పార్టీ శ్రేణుల కోసమేనని గతంలోనే చెప్పిన పవన్, కేడర్ కు గుర్తింపు, గౌరవం ఇచ్చేలా కీలకమైన స్థానాలను దక్కించుకున్నారని చెబుతున్నారు. కార్పొరేషన్లు, మున్సిపల్ చైర్మన్ స్థానాలతోపాటు ఆయా పట్టణ సంస్థల్లో కార్పొరేటర్లు, కౌన్సిలర్ పదవులలో గౌరవప్రదమైన సంఖ్యలో స్థానాలు తీసుకుని పార్టీని పూర్తిస్థాయిలో విస్తరించేలా పవన్ అడుగులు వేస్తున్నారని చెబుతున్నారు. ప్రధానంగా విజయవాడ కార్పొరేషన్ దక్కించుకున్న జనసేనాని ఆ స్థానంలో మేయర్ అభ్యర్థిగా వంగవీటి రాధాకృష్ణను ఎంపిక చేయడంలో తిరుగులేని వ్యూహాన్ని రచించారని అంటున్నారు.

**విజయవాడ, వంగవీటి పవన్ ద్విముఖ వ్యూహం**

రాష్ట్రంలో కీలకమైన విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ను పొత్తుల్లో భాగంగా దక్కించుకోవడం ద్వారా జనసేనాని వ్యూహం స్పష్టమవుతోందని అంటున్నారు. గోదావరి జిల్లాల తర్వాత కాపుల ప్రభావం ఎక్కువగా ఉండే విజయవాడ నగరంలో జనసేన జెండా ఎగరవేయడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఆ సామాజిక వర్గంపై బలమైన ముద్ర వేయాలని పవన్ భావిస్తున్నారని అంటున్నారు. అదే సమయంలో వంగవీటి బ్రాండ్ ను సొంతం చేసుకోవడం ద్వారా కాపుల్లో తన ఇమేజ్ మరింత పెంచుకునే దిశగా అడుగులు వేశారని చెబుతున్నారు. దీనివల్ల కాపు సామాజికవర్గాన్ని పవన్ ఆకర్షించారని అంటున్నారు. ఇప్పటికే ఆ సామాజికవర్గంలో పవన్ పట్ల సానుకూల వైఖరి ఉందని, తాజా నిర్ణయాల వల్ల చిన్న చిన్న అసంతృప్తులు ఉన్నప్పటికీ తొలగిపోయే పరిస్థితి ఉందని అంచనా వేస్తున్నారు.

**వంగవీటి ముద్రపై శాశ్వత పట్టు**

విజయవాడ మేయర్ గా వంగవీటి రాధాకృష్ణను నిలపడం ద్వారా పవన్ రాజకీయంగా పట్టు బిగించే వ్యూహాన్ని అమలు చేశారని అంటున్నారు. రాష్ట్రంలో వంగవీటి బ్రాండ్ కు పార్టీలకు అతీతంగా అభిమానులు ఉన్నారని, ఇన్నాళ్లు తమ నాయకుడు వంగవీటి మోహనరంగా వారసులకు సరైన గుర్తింపు లేదని వారిలో ఆవేదన ఉండేదని అంటున్నారు. ఈ కారణంగా నామినేటెడ్ పదవుల పందేరం జరిగిన ప్రతిసారి వంగవీటి వారసుడిగా మాజీ ఎమ్మెల్యే రాధాకృష్ణ పేరు ప్రముఖంగా వినిపించేదని అంటున్నారు. అయితే రకరకాల సమీకరణాలతో వంగవీటి పేరు వెనక్కి వెళ్లిపోయేదని అంటున్నారు. ఈ పరిస్థితుల్లో మేయర్ గా వంగవీటి రాధాకృష్ణ పేరు తెరపైకి తీసుకురావడమే కాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబును ఒప్పించారని చెబుతున్నారు. అదేసమయంలో వంగవీటిని టీడీపీ నుంచి జనసేనలోకి తీసుకురావడం కూడా పవన్ రాజకీయ చాణక్యానికి నిదర్శనంగా చెబుతున్నారు. దీనిద్వారా వంగవీటి బ్రాండ్ ను జనసేనాని సొంతం చేసుకున్నారని అంటున్నారు.

**విజయవాడ నగరంపై పట్టు**

రాష్ట్ర రాజకీయాల్లో విజయవాడ నగరం అత్యంత కీలకం. రాష్ట్ర రాజకీయాలకు విజయవాడే కేంద్రం. ఒకప్పుడు వ్యాపార, వాణిజ్య కేంద్రంగా విలసిల్లిన విజయవాడ రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్ర రాజకీయాలకు కేంద్రంగా మారింది. రాజధానికి సమీపంలో ఉన్న ఈ నగరంలోనే పెద్ద సంఖ్యలో నేతలు, ఉద్యోగులు నివసిస్తున్నారు. దీంతో విజయవాడ నగరానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రాముఖ్యత పెరిగింది. ఇలాంటి నగరంపై జనసేన జెండా ఎగురవేస్తే ఆ ప్రభావం రాష్ట్రం మొత్తం ఉంటుందని జనసేనాని పవన్ వ్యూహాత్మకంగా అడుగులు వేశారని అంటున్నారు. అందుకే తమ పార్టీ నేతలు ఎక్కువగా మచిలీపట్నం కార్పొరేషన్ కావాలని తొలి నుంచి హడావుడి చేసినప్పటికీ పవన్ మౌనంగా తన వ్యూహాన్ని అమలు చేశారని అంటున్నారు. పార్టీ అవసరాల రీత్యా విజయవాడ జనసేనకే దక్కాలనే ఆలోచనతో ముందుగా సరైన అభ్యర్థిని వెతికి ఆ తర్వాత ఆయన పేరుతో టీడీపీని ఒత్తిడి చేశారని అంటున్నారు. దీంతో వంగవీటి విషయంలో టీడీపీ అధిష్టానం వ్యతిరేకించలేక విజయవాడ కార్పొరేషన్ ను జనసేనకు అప్పగించిందని చెబుతున్నారు.

## టీడీపీలో చిన్న శ్రీనుకు తొలి షాక్.. విజయనగరం మేయర్ అభ్యర్థి ఎంపికపై అనూహ్య నిర్ణయం



**విజయవాడ అక్టోబరు 17 పెన్ పవర్:** విజయనగరం మేయర్ సీటు ఎంపికపై టీడీపీ అనూహ్య నిర్ణయం తీసుకుంది. ఈ సీటు ఆశించి పార్టీలో చేరిన జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ చిన్న శ్రీనుకు షాక్ ఇచ్చిందని ప్రచారం జరుగుతోంది. చిన్న శ్రీను కుమార్తె సిరి సహస్ర విజయనగరం మేయరుగా పోటీ చేయాలని భావించారని, ఈ కారణంగానే చిన్న శ్రీను టీడీపీలోకి వచ్చారంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అయితే టీడీపీ అధిష్టానం మాత్రం చిన్న శ్రీను కుమార్తెను కాదని పార్టీలో తొలి నుంచి కొనసాగుతున్న అవనాపు భార్గవికి అవకాశం ఇచ్చింది. ప్రస్తుతం ఈ నిర్ణయం విజయనగరం జిల్లా రాజకీయాల్లో హాట్ టాపిక్ అవుతోంది. మేయర్ ఎంపికలో స్థానిక ఎమ్మెల్యే ఆదితి గజపతిరాజు మాటకే అధిష్టానం ప్రాధాన్యం ఇచ్చిందని అంటున్నారు.

విజయనగరం మేయర్ అభ్యర్థిగా అవనాపు భార్గవిని ఎంపిక చేస్తూ టీడీపీ అధిష్టానం తీసుకున్న నిర్ణయం హాట్ టాపిక్ అవుతోంది. పార్టీపరంగా ఈ నిర్ణయాన్ని కార్యకర్తలు సమర్థిస్తున్నప్పటికీ, సీనియర్ నేత చిన్న శ్రీనుకు టీడీపీలో తొలి షాక్ ఎదురైనట్లుగా భావించాలని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. గత నెలలో వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చిన చిన్న శ్రీనుకు టీడీపీ రాజకీయాలు ఎలా ఉంటాయో ఈ నిర్ణయం ద్వారా తెలియజేసినట్టైందని అంటున్నారు. వైసీపీలో ఉండగా సర్వం తానై వ్యవహరించిన చిన్నశ్రీనుకు టీడీపీలో అటువంటి జోరు చూపేందుకు అవకాశం ఉండదని అధిష్టానం సంకేతాలు పంపిందని అంటున్నారు. విజయనగరం మేయర్ సీటు జనరల్ మహిళకు రిజర్వు చేశారు. దీంతో చిన్న శ్రీను కుమార్తె సిరి సహస్రకు లైన్ క్లియర్ అయినట్లే భావించారు. కానీ, పార్టీ అధిష్టానం అనూహ్యంగా బీసీ మహిళ అవనాపు భార్గవికి అవకాశం ఇచ్చింది. అవనాపు కుటుంబం తొలి నుంచి టీడీపీలో ఉండేది. 2004 తర్వాత కాంగ్రెస్ లోకి వెళ్లిన అవనాపు కుటుంబం గత ఎన్నికల ముందు తిరిగి టీడీపీలోకి వచ్చింది. రెండున్నరేళ్లుగా ఎమ్మెల్యే ఆదితి గజపతిరాజుకు వెన్నుదన్నుగా నిలుస్తూ వస్తోంది. ఈ నేపథ్యంలో అవనాపు భార్గవికి మేయర్ సీటు ఖరారు చేసినట్లుగా చెబుతున్నారు. దీంతో సీనియర్ నేత చిన్న శ్రీనుకు ఆశాభంగం తప్పలేదని అంటున్నారు.చిన్న శ్రీను కుమార్తె సిరి సహస్ర మేయర్ గా పోటీ చేయాలని ఉవ్విళ్లూరారని అంటున్నారు. ఈ కారణంతోనే ఆమె గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని టీడీపీలో చేరారని చెబుతున్నారు. అయితే టీడీపీలోకి కొత్తగా వచ్చిన సిరి సహస్రకు మేయర్ సీటు ఎలా ఇస్తారని పార్టీ వర్గాల నుంచి ప్రశ్నలు ఎదురయ్యాయని అంటున్నారు. ఇది గమనించే పార్టీలో తొలి నుంచి ఉన్నవారికి అవకాశం ఇచ్చారని అంటున్నారు. అయితే చిన్న శ్రీను తన కుమార్తెకు మేయర్ సీటు ఆశించిన విషయం వాస్తవమే అయినప్పటికీ టీడీపీలో చేరిన తర్వాత అటువంటి ప్రయత్నాలు ఏవీ చేయలేదని ఆయన మద్దతుదారులు చెబుతున్నారు. ఆయనకు ఏ పదవి ఇవ్వాలనే అంశాన్ని పార్టీ అధిష్టానం చూసుకుంటుందని, ఆ విషయంలో తమకు రెండో ఆలోచన లేదని అంటున్నారు. మొత్తానికి విజయనగరం మేయర్ సీటు ఎంపికతో చిన్న శ్రీను ఆశలు గల్లంతు చేశారన్న వాదనే ఎక్కువగా వినిపిస్తోంది.

# బీజేపీతో వైఎస్సార్‌సీపీ దోస్తీకి శాశ్వత ముగింపేనా?

**విజయవాడ అక్టోబరు 17 పెన్ పవర్:**

కాక్రోచ్ జనతా పార్టీ కీలక నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాలల అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన ట్వీట్ జాతీయ రాజకీయాల్లో,సోషల్ మీడియా వేదికల్లో ఊహించని ప్రకంపనలు సృష్టిస్తోంది. ఢిల్లీ వేదికగా కేంద్ర ప్రభుత్వ వైఖరిపై, ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీ యంత్రాంగం, కేంద్ర ఎన్నికల సంఘం తీరును సిజేపీ తీవ్రంగావ్యతిరేకిస్తున్న వేళ.. జగన్ నేరుగా ఆ పార్టీ నేతలకు సానుభూతి తెలపడమే కాకుండా, సిజేపీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే, నేత అజింక్య షిండేలు ఆ ట్వీట్‌ను రీట్వీట్ చేస్తూ థ్యాంక్స్ చెప్పడం రాజకీయప్రాధాన్యతను సంతరించుకుంది. ఎలక్షన్ సిస్టమ్‌పై జగన్ చేసిన ఘాటు వ్యాఖ్యలు, పరోక్షంగా మోదీ ప్రభుత్వపు ముందస్తు అరెస్టుల వైఖరిని ఎండగట్టడం ఆయన తాజా రాజకీయ వ్యూహానికి నిదర్శనంగామారుతోంది.గతంలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత, విపక్షాల నిరసన తీరును ప్రస్తావిస్తూ పరిస్థితులు ఇలాగే ఉంటే మేం కూడా కాక్రోచ్‌లం అవుతాం అని జగన్ వ్యాఖ్యానించారు. ఇప్పుడు అదే కాక్రోచ్ జనతా పార్టీ జాతీయ స్థాయిలో బీజేపీకి, ప్రధాని నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా తీవ్ర స్థాయిలో వీధిపోరాటాలు చేస్తుంటే జగన్ వారికి సంపూర్ణ అండగా నిలుస్తున్నారు.

ఈ పరిణామం వైఎస్సార్‌సీపీ కేవలం తాత్కాలిక నిరసనలకు పరిమితం కాకుండా, కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వానికి వ్యతిరేకంగా బలమైన యాంటీ బేస్ ను నిర్మించుకోవడానికి మానసికంగా సిద్ధపడిందనే సంకేతాలను ఇస్తోంది.అయితే ఇక్కడే ఒక పెద్ద పొలిటికల్ వైరుధ్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఒకవైపు ఏపీలో అధికారంలో ఉన్న టీడీపీ-జనసేన-బీజేపీ కూటమిని ఢీకొట్టడానికి జగన్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. మరోవైపు జాతీయ స్థాయిలో బీజేపీతో వైరం పెట్టుకోకుండా, కేంద్ర దర్యాప్తు సంస్థల కేసులు, ఢిల్లీ మద్దతు కోసం గతంలో వ్యూహాత్మక మౌనం పాటించేవారు. కానీ ఇప్పుడు నేరుగా మోదీ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న, మోదీపై ఘాటు వ్యాఖ్యలు చేస్తున్న కాక్రోచ్ జనతా పార్టీకి నేరుగా మద్దతు ప్రకటించడం ద్వారా బీజేపీతో జగన్ బంధం ఇక పూర్తిగా తెగిపోయినట్లేనా అనే అనుమానాలు బలపడుతున్నాయి.

బీజేపీ విషయంలో పరోక్షంగా సైలెంట్‌గా ఉంటూనే, బీజేపీని తీవ్రంగా ఎండగట్టే తీవ్రవాద నిరసన గ్రూపులకు మద్దతివ్వడం వల్ల వైఎస్సార్‌సీపీ నైతికతపై సొంత పార్టీ శ్రేణుల్లోనే అనిశ్చితి నెలకొంటోంది.ఈ వైఖరివైఎస్సార్‌సీపీ రాజకీయ విశ్వసనీయతను ప్రశ్నించేలా చేస్తోందని భావిస్తున్నారు. అధికారం కోల్పోయిన తర్వాత ఓటు చోరీ, ఈవీఎంలు, కేంద్ర ఎన్నికల సంఘం పక్షపాతం అంటూ జగన్ వరుసగా గొంతువిప్పుతున్నారు. కానీ, ఏపీలో 2019లో వైఎస్సార్‌సీపీ 151 సీట్లు గెలిచినప్పుడు లేని లోపాలు, 2024లో ఓడిపోగానే ఎన్నికల వ్యవస్థలోనే లోపాలు ఉన్నాయంటూ జగన్ మాట్లాడటాన్ని బీజేపీ తీవ్రంగా తప్పుపడుతోంది. ఏపీ బీజేపీ నేతలు సైతం జగన్ వ్యాఖ్యలపై నిప్పులు చెరుగుతూ.. ఓడిపోతే వ్యవస్థ తప్పు, గెలిస్తే వ్యవస్థ ఒప్పా?" అంటూ ప్రశ్నిస్తున్నారు. సోషల్ మీడియాలో కూడా ఈ అంశంపై భిన్నమైన రాజకీయ చర్చ నడుస్తోంది. గతంలో కాక్రోచ్ జనతా పార్టీ నేత సౌరవ్ దాస్ స్వయంగా జగన్ కుటుంబానికి చెందిన భారతి సిమెంట్స్ , ఈడీ కేసులపై సంచలన ట్వీట్లు చేసిన అంశాలను నెటిజన్లు రీ-పోస్ట్ చేస్తున్నారు. గతంలో మిమ్మల్ని విమర్శించిన వారికే నేడు మద్దతు ఇస్తున్నారా? అంటూ నెటిజన్లు జగన్ ట్వీట్‌ను ప్రశ్నిస్తుంటే, మరొకవైపు వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు మాత్రం ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడే ఎవరికైనా తమ నాయకుడు అండగా నిలుస్తాడని రీ-ట్వీట్లు చేస్తున్నారు.కాక్రోచ్ జనతా పార్టీకి బహిరంగ మద్దతు ఇవ్వడం ద్వారా జగన్ మోహన్ రెడ్డి ఒక పెద్ద పొలిటికల్‌గ్యాంబుల్ ఆడారని చెప్పవచ్చు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీతో ఉన్న సత్సంబంధాలను వదులుకుని, నేరుగా ఢిల్లీ స్థాయిలో విపక్షాల వైపు నిలబడే సంకేతాలు ఇవ్వడం వల్ల రాబోయే రోజుల్లో ఏపీ రాజకీయాల్లోనే కాక, జగన్‌పై ఉన్న వివిధ కేంద్ర దర్యాప్తు కేసుల్లోనూ పరిణామాలు వేగంగా మారే అవకాశం ఉంది. మరి జగన్ ఇకపై నేరుగా బీజేపీతోనే ఢీకొట్టేందుకు పూర్తిస్థాయిలో రంగంలోకి దిగుతారో లేకవ్యూహాత్మక వెనకడుగు వేస్తారో వేచి చూడాల్సిందే.

# క్షేత్రస్థాయి ముచ్చెమటలు

**విజయవాడ అక్టోబరు 17 పెన్ పవర్:** లోకల్ పోల్స్ విషయంలో వైఎస్సార్‌సీపీ మునుపెన్నడూ లేనంత నీరసంగా కనిపిస్తోంది. కూటమి ప్రభుత్వంపై తాము పెద్ద ఎత్తున పోరాడుతున్నామని రంగుల కలలు కంటున్న వైఎస్సార్‌సీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డికి, క్షేత్రస్థాయి రాజకీయ వాస్తవాలు ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. మున్సిపల్ ఎన్నికల రేసులో మేయర్, మున్సిపల్ చైర్మన్ పీఠాలపై కేవలం ఎమ్మెల్యే స్థాయి లేదా అంతకంటే బలమైనముఖ్యనేతలనే అభ్యర్థులుగా నిలబెట్టాలని జగన్ ప్రణాళికలు రచించారు. కూటమిని ఢీకొట్టేందుకు సీనియర్లు, మాజీ ఎమ్మెల్యేలు, జిల్లా ఇంఛార్జ్‌లు అంతా ప్రత్యక్ష బరిలోకి దిగాలని తీవ్ర ఒత్తిడి తెచ్చారు.అయితే ఆయన పిలుపును ఖాతరు చేస్తూ పోటీకి సిద్ధమని ఒక్కరంటే ఒక్క ముఖ్యనేత కూడా ముందుకు రాకపోవడం పార్టీ అగ్రనాయకత్వానికి కోలుకోలేని షాక్ ఇచ్చింది.రాజకీయంగా కీలకమైన ప్రకాశంజిల్లా కేంద్రం ఒంగోలు కార్పొరేషన్‌లో బరిలో నిలిచేందుకు వైఎస్సార్‌సీపీ నుంచి ఒక్కటంటే ఒక్క ముఖ్యనేత కూడా ముందుకు రాలేదంటే ఆ పార్టీ పరిస్థితి ఎంతలా దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. అధికారంపోయాక కూటమి ధాటికి తట్టుకుని నిలబడే ధైర్యం లేక, పోరులో ఓటమి ఖాయమని ముందే తేలిపోవడంతో సీనియర్లంతా చేతులెత్తేశారు. నగరాల్లోనూ, మున్సిపాలిటీల్లోనూ ఆర్థికంగా, రాజకీయంగా అండగానిలవాల్సిన అగ్రనేతలు కాడిపడేయడంతో, వేరే దారి లేక వైఎస్సార్‌సీపీ ఆఖరి నిమిషంలో ద్వితీయ శ్రేణి నాయకులను, అనామక అభ్యర్థులను ఖరారు చేస్తూ జాబితాలు విడుదల చేయాల్సిన దుస్థితిఏర్పడింది.ఇక కనీసం సామాజిక సమీకరణాలైనా కాపాడుకున్నామని చెప్పుకోవడానికి, బీసీలకు, బలహీన వర్గాలకు అవకాశాలు కల్పించామంటూ వైఎస్సార్‌సీపీ నేతలు సరికొత్త కప్పిపుచ్చే రాజకీయంమొదలుపెట్టారు. ప్రధాన నేతలు పోటీ నుంచి తప్పుకోవడంతో ఖాళీ అయిన స్థానాలను భర్తీ చేసేందుకు బలవంతంగా కొంతమంది ద్వితీయ శ్రేణి నేతలకు బి-ఫారాలు పంపిణీ చేస్తున్నారు. కానీ, నామినేషన్లఘట్టం ముగిసే వరకు ఈ అభ్యర్థులు నిజంగానే పోటీలో ఉంటారా లేక ఉపసంహరణ బాట పట్టి బరి నుంచి తప్పుకుంటారా అనేది పెద్ద ప్రశ్నార్థకంగా మారింది. ఒకవేళ చివరిదాకా బరిలో నిలిచినా, అదికేవలం నామ్‌కే వాస్తే పోరాటమే తప్ప క్షేత్రస్థాయిలో గట్టిగా ప్రచారం చేసే శక్తి గానీ, వనరులుగానీ ఆ ద్వితీయ శ్రేణి నేతలకు లేవు.అధికారంలో ఉన్నప్పుడు విర్రవీగి, సొంత పార్టీ కేడర్‌ను గానీ, ద్వితీయ శ్రేణి నాయకులను గానీ కనీసం పట్టించుకోని జగన్ రెడ్డి విధానాలే ఇప్పుడు ఆ పార్టీకి శరాఘాతంగా మారాయి. మేయర్, చైర్మన్ సీట్లకే గతిలేక అభ్యర్థుల కోసం వెతుక్కునే దుస్థితి దాపురిస్తే, వార్డు స్థాయిలో డివిజన్లలో కూటమి అభ్యర్థులను ఎదుర్కొనే ధైర్యం ఎవరికి ఉంటుంది? యుద్ధరంగానికి సైన్యాన్ని నడిపించాల్సిన సేనాధిపతులే పారిపోతుంటే, ద్వితీయ శ్రేణి నేతలను బలిపశువులను చేస్తూ వైఎస్సార్‌సీపీ ఆడుతున్న రాజకీయం ఆ పార్టీకి మరింత ఇబ్బందికరమే.

ఆర్థిక సాయం చేస్తేనే పోటీ అంటున్న భాగ్యలక్ష్మి

ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి అనుసరిస్తున్న అస్తవ్యస్త వ్యూహాలు ఆ పార్టీని పాతాళానికి తొక్కేస్తున్నాయి. ముఖ్యంగా కృష్ణా జిల్లా రాజకీయ కేంద్రమైనవిజయవాడ నగరపాలక సంస్థ మేయర్ పీఠం కోసం అభ్యర్థుల ఎంపిక ఆయన పలుకుబడి ఎంతటిదో తేల్చేసింది. ప్రధాన నేతలంతా పోటీకి ముఖం చాటేయడంతో చివరికి దిక్కుతోచక మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి పేరును బలవంతంగా తెరపైకి తెచ్చారు. అయితే నామినేషన్ల పర్వం ముంచుకొస్తున్న తరుణంలో ఆమె చేతులెత్తేయడంతో ఇప్పుడు వైఎస్సార్‌సీపీ పెద్దలకు షాక్ తగిలినట్లయింది.నిజానికివిజయవాడ మేయర్ స్థానానికి రాయన భాగ్యలక్ష్మిని బరిలో దించే ఆలోచనే పార్టీ అధిష్టానానికి లేదు. ఎందుకంటే ఎన్నికల్లో కోట్లు ఖర్చు పెట్టి పోరాడే సత్తా, ఓట్లు రాల్చే బలమైన నాయకత్వం ఆమె వద్దలేదనే అంచనాతో పెద్దలంతా వేరే పేర్లపై కసరత్తు చేశారు. తొలుత యువనేత దేవినేని అవినాష్‌ను లేదా ఆయన సతీమణిని మేయర్ అభ్యర్థిగా నిలబెట్టాలని తీవ్రంగా ప్రయత్నించారు. ఆ తర్వాత మాజీమేయర్ కేశినేని శ్వేతను కూడా సంప్రదించి బతిమలాడి చూశారు. అంతిమంగా తానే జగన్ రెడ్డికి స్వయంగా బంధువునంటూ పార్టీలో సర్వస్వం తానేనని చెలామణి అయ్యే దేవినేని గౌతం రెడ్డి... తనకుమార్తెను బరిలో దించాలని పార్టీ నేతలు తీవ్రంగా ఒత్తిడి తెచ్చారు. కానీ ఎవరూ ముందుకు రాలేదు.ఉమ్మడి కృష్ణా జిల్లాలోని వైఎస్సార్‌సీపీ ముఖ్యనేతలందరి గడప తొక్కి, కాళ్లబేరానికి వచ్చి మేయర్‌రేసులో నిలబడాలని కోరినా ఒక్కరంటే ఒక్కరు కూడా ముందుకు రాలేదు. అధికారంలో ఉన్నప్పుడు కేడర్‌ను పట్టించుకోకపోవడం, ఇప్పుడు ఎన్నికల్లో కూటమి ప్రభంజనాన్ని తట్టుకుని నిలబడే ధైర్యం లేకఅందరూ చేతులెత్తేశారు. నేతలందరూ దండం పెట్టి పారిపోవడంతో చేసేది లేక, చివరికి ఎవరికైతే ఇవ్వకూడదని అనుకున్నారో అదే రాయన భాగ్యలక్ష్మిని పార్టీ అగ్రనేతలు బతిమలాడి మరీ అభ్యర్థిగాప్రకటించారు.అయితే ఈ నాటకీయ పరిణామాల మధ్య రాయన భాగ్యలక్ష్మి అకస్మాత్తుగా ప్లేట్ మార్చి వైఎస్సార్‌సీపీ పెద్దలకు షాక్ ఇచ్చారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి తన వద్ద చిల్లిగవ్వ లేదని, మీరే అన్నీసర్ది, డబ్బులు ముందుగా ఇస్తేనే తాను నామినేషన్ వేస్తానని తెగేసి చెప్పినట్లు సమాచారం. తనను అభ్యర్థిగా ఖరారు చేసి చేతులు దులుపుకోవాలని చూస్తే కుదరదని, ప్రచార ఖర్చులన్నీ పార్టీయేభరించాలని ఆమె నేతలను డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అభ్యర్థులు కరవై దిక్కుతోచని స్థితిలో ఉన్న వైఎస్సార్‌సీపీ అధినాయకత్వానికి, భాగ్యలక్ష్మి చేసిన ఈ డబ్బుల డిమాండ్ మింగుడుపడకవిజయవాడ రాజకీయం రంజుగా మారింది.

# ముంబై ఇండియన్స్ హెడ్ కోచ్ ఎవరు? ద్రవిడ్, గిల్‌క్రిస్ట్, మోర్గాన్‌కు నో ఛాన్స్!



ఐపీఎల్ 2026లో ఎదురైన దారుణ వైఫల్యం (9వ స్థానం) తర్వాత ఐదుసార్లు ఛాంపియన్ ముంబై ఇండియన్స్ , హెడ్ కోచ్ మహేల జయవర్ధనే పరస్పర అంగీకారంతో విడిపోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ముంబై ఇండియన్స్‌కు తదుపరి ప్రధాన కోచ్‌గా ఎవరు వ్యవహరిస్తారనే అంశం ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చ నడుస్తోంది.

**రేసు నుంచి తప్పుకున్న రాహుల్ ద్రవిడ్:**
టీమిండియాను 2024 టీ20 ప్రపంచ కప్ విజేతగా నిలిపిన రాహుల్ ద్రవిడ్ ముంబై ఇండియన్స్ కోచ్ రేసులో ఉన్నారనే ప్రచారాన్ని ప్రముఖ క్రికెట్ మీడియా సంస్థ క్రిక్‌బజ్ ఖండించింది.
కుటుంబానికి ప్రాధాన్యం: ద్రవిడ్ ప్రస్తుతం తన కుటుంబానికి, ప్రత్యేకించి తన కుమారులు (సమిత్, అన్వయ్) క్రికెట్ కెరీర్‌పై దృష్టి పెట్టాలని చూస్తున్నారు. 2026 సీజన్‌కు ముందే రాజస్థాన్ రాయల్స్ కోచ్ పదవి నుంచి తప్పుకున్న ద్రవిడ్‌కు ఐపీఎల్ లీగ్ నుంచి భారీ ఆఫర్లు వచ్చినప్పటికీ, ఆయన ఐపీఎల్ 2027 సీజన్‌లో కోచింగ్ బాధ్యతలు చేపట్టడానికి ఆసక్తిగా లేరని స్పష్టమైంది.
ఇదే బాటలో ఆస్ట్రేలియా దిగ్గజం ఆడమ్ గిల్‌క్రిస్ట్, ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ ఇయాన్ మోర్గాన్ కూడా తాము అందుబాటులో లేమని ఐపీఎల్ ఫ్రాంచైజీలకు తెగేసి చెప్పారు.

**ముంబై ఇండియన్స్ కోచ్ రేసులో ఉన్నది వీళ్లే:**
మైఖేల్ హస్సీ : చెన్నై సూపర్ కింగ్స్ (జూఖ) బ్యాటింగ్ కోచ్ పదవి నుంచి తప్పుకున్న హస్సీ, ఐపీఎల్ ఫ్రాంచైజీలతో చర్చలు జరుపుతున్నారు. ఆయన ముంబై ఇండియన్స్ రేసులో ప్రధానంగా ఉండే అవకాశం ఉంది.
ఆడ్రియన్ బిరెల్ : సౌతాఫ్రికాకు చెందిన ఈ సీనియర్ కోచ్ ప్రస్తుతం ఫ్రాంచైజీ క్రికెట్‌లో హాట్ కేక్‌లుగా మారారు. ూూ20 లీగ్‌లో సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ జట్టుకు ఏకంగా 3 టైటిళ్లు, 4 ఫైనల్స్ అందించారు.
ఆరోన్ ఫించ్ : ఆస్ట్రేలియా టీ20 ప్రపంచ కప్ విజేత కెప్టెన్ ఆరోన్ ఫించ్ కూడా కొన్ని ఐపీఎల్ జట్లతో చర్చలు జరిపినట్లు తెలుస్తోంది.

**కొత్త కోచ్ నిర్ణయంపైనే సపోర్ట్ స్టాఫ్ భవితవ్యం:**
ముంబై ఇండియన్స్ యాజమాన్యం తమ నూతన హెడ్ కోచ్ ఎంపిక కోసం త్వరలోనే ఇంటర్వ్యూలు ప్రారంభించనుంది.
కొత్తగా వచ్చే హెడ్ కోచ్‌కే ప్రస్తుత సపోర్ట్ స్టాఫ్ అయిన లసిత్ మలింగ, పారస్ మాంబ్రే (బౌలింగ్ కోచ్‌లు), కీరన్ పొలార్డ్ (బ్యాటింగ్ కోచ్), కార్ల్ హాప్‌కిన్సన్ (ఫీల్డింగ్ కోచ్)లను కొనసాగించాలా వద్దా అనే నిర్ణయాధికారాన్ని ఫ్రాంచైజీ వదిలేసింది.

# బుమ్రా ఇన్.. ఐదుగురు ఔట్! న్యూజిలాండ్ సిరీస్‌కు భారత టెస్ట్ జట్టులో భారీ మార్పులు



న్యూజిలాండ్ పర్యటనలో భాగంగా నవంబర్ 19వ తేదీ నుంచి ప్రారంభం కానున్న రెండు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ కోసం భారత జాతీయ ఎంపిక కమిటీ బీసీసీఐ ద్వారా 16 మంది సభ్యులతో కూడిన జట్టును ప్రకటించింది. గత ఆగస్టులో శ్రీలంకతో జరిగిన టెస్టు సిరీస్‌తో పోలిస్తే, ఈ పర్యటన కోసం టీమిండియాలో ఏకంగా 5 కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. అందరి దృష్టిని ఆకర్షించిన ప్రధాన అంశం జస్ప్రీత్ బుమ్రా పునరాగమనం, మోకాలి గాయం కారణంగా లంక సిరీస్‌కు దూరమైన బుమ్రా, ఇప్పుడు పూర్తి ఫిట్‌నెస్ సాధించి కివీస్ గడ్డపై భారత పేస్ దళానికి నాయకత్వం వహించబోతున్నాడు.

**బౌలింగ్ విభాగంలో కీలక మార్పులు:**
న్యూజిలాండ్ వేగవంతమైన పిచ్‌లను దృష్టిలో పెట్టుకుని సెలెక్టర్లు ఐదుగురు ఫాస్ట్ బౌలర్లకు జట్టులో చోటు కల్పించగా, ముగ్గురు స్పిన్నర్లను మాత్రమే ఎంపిక చేశారు.
ఆకాశ్ దీప్ రీ-ఎంట్రీ: వెన్ను గాయం కారణంగా దాదాపు ఏడాది కాలంగా టెస్టులకు దూరంగా ఉన్న ఆకాశ్ దీప్ మళ్లీ టెస్టు జట్టులోకి వచ్చాడు.
అన్షుల్ కంబోజ్ కమ్‌బ్యాక్: ఇంగ్లాండ్‌పై మాంచెస్టర్ టెస్టులో ఆడిన తర్వాత జట్టుకు దూరమైన అన్షుల్ కంబోజ్ మళ్లీ సెలెక్టర్ల పిలుపునందుకున్నాడు.
సాయి సుదర్శన్, సుందర్ రీ-ఎంట్రీ: గాయాల కారణంగా శ్రీలంక టూర్ కు దూరమైన సాయి సుదర్శన్, వాషింగ్టన్ సుందర్‌లు తిరిగి తుది జట్టు రేసులోకి వచ్చారు.

**జట్టు నుంచి వైదొలిగిన ఐదుగురు ఆటగాళ్లు:**
శ్రీలంక సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసిన స్పిన్నర్ మానవ్ సుతార్ కు కివీస్ కండిషన్స్ దృష్ట్యా చోటు దక్కలేదు. అలాగే సర్ఫరాజ్ ఖాన్, సారాంశ్ జైన్, గుర్నూర్ బ్రార్, ఆకిబ్ నబీలను ఈ పర్యటనకు పక్కనపెట్టారు.

**ఇన్** : జస్ప్రీత్ బుమ్రా, ఆకాశ్ దీప్, సాయి సుదర్శన్, వాషింగ్టన్ సుందర్, అన్షుల్ కంబోజ్.

**ఔట్** : మానవ్ సుతార్, ఆకిబ్ నబీ, గుర్నూర్ బ్రార్, సర్ఫరాజ్ ఖాన్, సారాంశ్ జైన్.

**భారత టెస్టు జట్టు :**
శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్ (వైస్ కెప్టెన్), దేవదత్ పడిక్కల్, రిషభ్ పంత్ (ఫిట్‌నెస్‌కు లోబడి), ధృవ్ జురెల్ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా, అన్షుల్ కంబోజ్, జస్ప్రీత్ బుమ్రా, ప్రసిద్ధ్ కృష్ణ (ఫిట్‌నెస్‌కు లోబడి), ఆకాశ్ దీప్, సాయి సుదర్శన్, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్.

# వాన దెబ్బకు ఐదో టీ20 రద్దు.. భారత్-విండీస్ సిరీస్ ఇలా ముగిసింది!



భారత్, వెస్టిండీస్ మధ్య జరగాల్సిన నిర్ణయాత్మక ఐదో టీ20 మ్యాచ్‌కు వరుణుడు అడ్డుపడ్డాడు. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ వర్షం కారణంగా ఫలితం తేలకుండానే రద్దయింది. దీంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్ 2-2తో ముగిసింది. వర్షం అంతరాయం మధ్య కాసేపు సాగిన ఆటలో భారత బ్యాటర్లు పరుగుల సునామీ సృష్టించినా, చివరకు వరుణుడిదే పైచేయి అయింది.వర్షం కారణంగా మ్యాచ్ ఆలస్యంగా ప్రారంభమైంది.
టాస్ గెలిచిన వెస్టిండీస్ కెప్టెన్ రోవ్‌మన్ పావెల్ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా ఆరంభం నుంచే దూకుడు ప్రదర్శించింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ (6), సంజు శాంసన్ (16) వేగంగా ఆడే ప్రయత్నంలో అవుటయ్యారు. ఇషాన్ కిషన్ (10 బంతుల్లో 30) మెరుపు దాడి చేశాడు. ఇషాన్ తన ఇన్నింగ్స్‌లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో అలరించాడు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (14 బంతుల్లో 22) కూడా ధాటిగా ఆడడంతో స్కోరుబోర్డు పరుగులు పెట్టింది.
భారత ఇన్నింగ్స్‌లో 7.4 ఓవర్ల వద్ద తిలక్ వర్మ (7) ఐదో వికెట్‌గా ఔటైన వెంటనే వర్షం మళ్లీ మొదలైంది. అప్పటికి జట్టు స్కోరు 118 పరుగులు. అంతకుముందు క్రీజులోకి వచ్చిన నమన్ ధీర్ కేవలం 6 బంతుల్లోనే ఒక ఫోర్, మూడు సిక్సర్లతో 24 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. విండీస్ బౌలర్లలో కీమో పాల్, షమార్ స్ప్రింగర్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు.వర్షం ఎంతకీ తెరిపివ్వకపోవడంతో, మైదానాన్ని సిద్ధం చేసేందుకు సిబ్బంది ప్రయత్నాలు ఫలించలేదు. దీంతో అంపైర్లు ఇరుజట్ల కెప్టెన్లతో చర్చించి మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. హోరాహోరీగా సాగుతుందని భావించిన సిరీస్ డిసైడర్ మ్యాచ్ ఇలా ముగియడంతో అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. అనంతరం ఇరు జట్లు ట్రోఫీని పంచుకున్నాయి.

# మౌని రాయ్ కొత్త లుక్ చూసాక గుండె గల్లంతే!



అందాల నటి మౌనీ రాయ్ నిరంతరం తన ఇన్ స్టా పోస్టులతో యువహృదయాలను కొల్లగొడుతున్న సంగతి తెలిసిందే. తన తాజా ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌తో సోషల్ మీడియాలో మరోసారి హల్‌చల్ చేశారు. ాూ స్టోరియన్..బిసో.. బిసోవ్ ఎక్స్ అనే క్యాప్షన్‌తో మౌని షేర్ చేసిన ఫోటో క్షణాల్లోనే వైరల్‌గా మారింది. ఆకర్షణీయమైన లుక్‌తో ఉన్న ఈ ఫోటోను చూసి అభిమానులు, నెటిజన్లు లైకులు, గుండె గుర్తు ఎమోజీలతో కామెంట్ సెక్షన్‌ను ముంచెత్తారు. ఈ పోస్ట్‌కు ఆమె తోటి సెలబ్రిటీల నుంచి కూడా విశేష స్పందన లభించింది. ప్రముఖ నటులు అర్జున్ బిజ్లానీ, అనుషా దండేకర్, అషీమా వర్ధన్, ప్రముఖ స్టైలిస్ట్ అనుసోరు వంటి పరిశ్రమ స్నేహితులు ఫైర్, హార్ట్ ఎమోజీలను పోస్ట్ చేస్తూ ఆమె స్టైలింగ్- అందాన్ని ప్రశంసించారు. తోటి నటీనటులు, టెలివిజన్ ప్రముఖులు చూపిన ఈ ఆప్యాయత సోషల్ మీడియాలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది .మౌనీ రాయ్ అభిమానులు, ఫ్యాన్ పేజీలు ఆమెను ఎంతగానో అభినందిస్తూ కామెంట్లు చేశారు. చాలామంది -రాకుమారి (షెహజాదీ)-, -డిస్నీ ప్రిన్సెస్-.. -దివా- అని అభివర్ణించారు. మౌని కేశాలంకరణ, దుస్తుల ఎంపికను మెచ్చుకుంటూ నెటిజన్లు ఆమెను ఫ్యాషన్ ఐకాన్‌గా అభివర్ణించారు. ఈ పోస్ట్ తో మౌని రాయ్ కు ఉన్న అంతర్జాతీయ, ప్రాంతీయ ప్రజాదరణ మరోసారి నిరూపితమైంది. బంగ్లాదేశ్ నుంచి వచ్చిన శుభాకాంక్షలతో పాటు, సొంత రాష్ట్రమైన పశ్చిమ బెంగాల్‌కు చెందిన అభిమానులు --సుభో శారదీయ-- అని బెంగాలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ కామెంట్లు చేశారు. భాషలు, సరిహద్దులతో సంబంధం లేకుండా మౌనీకి ఉన్న క్రేజ్‌కు ఇది నిదర్శనంగా నిలిచింది. మొత్తానికి ఒక్క పోస్ట్‌తో సోషల్ మీడియా వేదికగా ఈ స్థాయి స్పందన రావడం మౌనీ రాయ్ డిజిటల్ ఇంపాక్ట్ కి, స్టార్ డమ్‌కు అద్దం పడుతోంది. వెండితెరపైనే కాకుండా, సోషల్ మీడియాలోనూ తన విలక్షణమైన స్టైల్‌తో మిలియన్ల మంది అభిమానులను ఆకట్టుకుంటూ ఇంటర్నెట్ సెన్సేషన్‌గా కొనసాగుతున్నారు.



Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At published at D V RAO, FLAT NO: 402, VIGNESWARA PRANATHI REDDY TOWERS, OPP. BHARAT PETROLBUNK, VIDYANAGAR, TIRUPATI Dist.,editor GANTYADA APPARAO. PRGI Registration No. "APTEL/25/A4409" e-mail :editorpenpower@gmail.com, Mobile: 9059465965